సంపుటం 11 సంచిక 286 స్థావితము ట్రయ H నం 43

గోలకొండపత్రిక

హైదరాబాద్ 15-9-1958 సోమవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ 4 పేజీలు 7 నయాపైసలు

100917

గఫార్‌ఖాన్ విడుదలకు పశ్చిమ పాకిస్థాన్ ముఖ్యమంత్రి ఉత్తర్వులు

కరాచీ, సెప్టెంబర్ 14

సరిహద్దుగాంధీ ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను విడుదల చేయాల్సిందిగా పశ్చిమ పాకిస్థాన్ ముఖ్యమంత్రి ఉత్తర్వులిచ్చినట్లు నేడు తెలిసింది. నిన్ననే గఫార్‌ఖాన్ అరెస్టు చేయబడ్డాడు. ప్రభుత్వ ఉత్తర్వును ఉల్లంఘించి సరిహద్దులుదాటి క్వెట్టాలో ప్రవేశించాలని గఫార్‌ఖాన్ ప్రయత్నించాడు.

ఉభయ చైనాల సమస్య అంతరంగికం

న్యూయార్క్, సెప్టెంబర్ 14: అమెరికా టెలివిజన్ బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి సర్ ఆర్థర్ లాల్ ప్రజాచైనా, జాతీయచైనాలమధ్య పోరాటం పూర్తిగా అంతరంగిక సమస్య అన్నారు. అందువల్ల ఐక్యరాజ్య సమితి అధికార పరిధిలోకి యీ సమస్యరాదనీ విదేశీ జోక్యంకూడదని ఆయన తెలిపారు. తన గృహంలో మిగిలిఉన్న ఆఖరుగదినికూడా స్వాధీనంచేసుకోడంవంటి ప్రజాచైనా చర్యను ఎవరూ నిరోధించలేరనీ యూనోలో ప్రజాచైనావాకుప్రాతినిధ్యముంటే సమస్య తేలికగా తేలగలదనీ ఆలాంటి ప్రతిపాదనను వచ్చే జనరల్ అసెంబ్లీలో తాను తేగలననీ ఆయనన్నారు.

త్వరలోనే పార్లమెంటులో ప్రస్తుత కేరళ పరిస్థితిపై వివరంగా చర్చ

కేంద్రం తక్షణ చర్యలు తీసికోదగిన తీవ్రత ఉన్నట్లు కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం

ఆయా సంఘటనలపై కేరళ ప్రభుత్వ సంజాయిషీల్ని కేంద్రం కోరిందట

న్యూఢిల్లీ, సెప్టెం 14

ప్రస్తుతం కేరళరాష్ట్రంలోగలపరిస్థితినిగూర్చిపార్లమెంటులో యిప్పటి సెషన్ పూర్తిఅయ్యేలోపుగానే చర్చజరుగుతుందని తెలుస్తున్నది. ఈమధ్య జరిగిన అనేక సంఘటనలను పేర్కొని కేంద్ర ప్రభుత్వం కేరళ ప్రభుత్వంనుండి సంజాయిషీల్ని కోరిందట; జవాబులు వచ్చినపిమ్మట పార్లమెంటులో చర్చ జరుగుతుంది.

కేరళపై చర్చకు పార్లమెంటు పి. ఎస్. పి. వర్గం ఒక ప్రతిపాదన తెచ్చిఉంది. నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకూడా కేరళపై తీవ్రాందోళన వెల్లడిస్తూ తీర్మానించినందున కాంగ్రెసు పార్లమెంటరీపార్టీకూడా చర్చకు ప్రతిపాదన తెచ్చే అవకాశాలున్నాయి.

నేడు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశమై కేరళ పరిస్థితిని క్షుణ్ణముగా చర్చించిందిగాని, తీసుకోవలసిన చర్యలనేమి నిర్దిష్టంగా సూచించలేదు.

కాని ప్రస్తుతం కేరళలో గల రక్షణహీనమైన అరాచక స్థితిదృష్ట్యా కేంద్రప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని నేడు చర్చల సారాంశంగా వెల్లడి అవుతున్నది. వర్కింగ్ కమిటీ సభ్యులకు అందజేయబడిన శ్రీ ఢేబర్ నివేదికాంశాలను అందరూ అంగీకరించారు.

కేంద్రం పరిస్థితుల్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నదనీ, అప్పుడే తీవ్ర పరిష్కార చర్యను తీసుకోదలచలేదని ఒక ఉన్నత వర్గంద్వారా తెలిసింది.

కేరళ ప్రభుత్వ విధానము తరుచు పక్షపాతపూరితంగాను, చట్టానికి ప్రతికూలంగాను ఉంటున్నట్లు నేడు కాంగ్రెసు కార్యవర్గం అభిప్రాయాన్ని వెల్లడించింది.

రెండు గంటల చర్చానంతరము కేరళ పరిస్థితిపై కాంగ్రెస్ కార్యవర్గం తీవ్రాందోళనను వ్యక్తం చేసింది కేరళలో హింసాకాండకు, దౌర్జన్యాలకుగురై నష్టపోయినవారికి తమ సంతాపాన్ని సానుభూతిని అందజేయవలసిందిగా వర్కింగ్ కమిటీ కేరళ పి. సి. సి. ని కోరింది.

శ్రీ ఢేబర్ తననివేదికలో కేరళలో పరిస్థితి తానుభావించినదానికన్న చాల తీవ్రంగా ఉన్నట్లు తన పర్యటనానంతరం గ్రహించానని పేర్కొన్నట్లు తెలిసింది. అక్కడ అశాంతి పర్చడి ప్రజాస్వామ్య సిద్ధాంతానికి గొప్ప దెబ్బతగిలే సూచనను శ్రీ ఢేబర్ అనుమానించారట.

నేటి కేరళచర్చలో ప్రధాని నెహ్రూ, హోంమంత్రి పంత్ కూడ పాల్గొన్నారు. (యు. పి. ఐ)

పత్రికా స్వాతంత్ర్యానికి ప్రమాదం

గతంలో కంటె ప్రస్తుతమే ఎక్కువగా ఉన్నట్లు శ్రీచతుర్వేది వివరణ

రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల మహాసభలో ప్రసంగం

విజయవాడ, సెప్టెంబరు 14

భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్‌అధ్యక్షుడు శ్రీ జె. పి. చతుర్వేది నేడిక్కడ ప్రారంభమైన ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ద్వితీయ వార్షిక మహాసభకు అధ్యక్షత వహిస్తూ చరిత్రలో మరెప్పటికంటె యీ రోజుననే దేశంలో పత్రికా స్వాతంత్ర్యానికి ప్రమాదాలు ఎక్కువ ఉన్నవన్నారు. ఆ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించేటట్లు కనబడేవారి నుండి ప్రమాదము ఉంటుందన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు మహాసభను ప్రారంభించారు.

భారత పత్రికలలో సుమారు 50 శాతాన్ని 10 మంది కంట్రోలు చేస్తున్నారని ఆయనన్నారు. వారు దేశంలోని ప్రధాన వార్తాసంస్థ పి.టి.ఐ. ని కూడ కంట్రోలు చేస్తున్నారు. దేశ ప్రజలు పత్రికలలో చదివేది ఏమిటో వారు నిర్ణయిస్తున్నారు.

ప్రభుత్వం తగుశ్రద్ధ తీసుకొంటేనే గాని యు.పి.ఐ. (యునైటెడ్ ప్రెస్) తూతపడేటట్లున్నది. యు. పి. ఐ. ని నిర్వహించేవారి అసమర్థత ఈ పరిస్థితికి కారణం. భారతప్రభుత్వం ఈ దశలో నైనా ఒకట్రస్టు లేక కార్పొరేషన్‌ను నెలకొల్పడానికి భారత ప్రభుత్వం ఎందుకు పూనకోదు" అని ఆయన ప్రశ్నించారు.

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల నిర్ణయం బిల్లును ఆమోదింపజేసినందుకు భారత ప్రభుత్వానికి శ్రీ చతుర్వేది కృతజ్ఞతలు తెలిపారు.

పత్రికల యాజమాన్యం

పెద్దవైనా, చిన్నవైనా పత్రికా పరిశ్రమ పరిస్థితి బాగానే ఉన్నదనీ, ఎక్కడైనా కొద్దిపాటి పత్రికల ఆర్థిక పరిస్థితి సరిగా లేదంటే దానికికారణం మేనేజిమెంటులోని లోపమేననీ శ్రీ చతుర్వేది అన్నారు. కొన్ని పత్రికలు సరైన ఆదాయవ్యయాల్ని చూపడం లేదు.

ప్రాంతీయ భాషా పత్రికలు చాల అభివృద్ధి చెందుతున్నవని ఆయన అన్నారు. వాటి శక్తిని సద్వినియోగ పర్చాలి.

స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు తన ప్రారంభోపన్యాసంలో ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ పెంపొందడానికి పత్రికా స్వాతంత్ర్యం అత్యవసరమన్నారు. కాని నేడు పత్రికా స్వాతంత్ర్యం అంత పెద్దసమస్యకాదని ప్రజల నిరక్షరాస్యత, వారిలో పత్రికల వ్యాప్తి తక్కువగా ఉండటం ముఖ్యమైన అంశాలనీ ఆయనన్నారు.

దేశంలోని యితర ప్రముఖ భాషలతో పోల్చిచూస్తే తెలుగు పత్రికా రచన మరీ వెనుకబడి ఉన్నదని ఆయనన్నారు వార్తాపత్రికలు జిల్లా స్థాయిలోకూడ నెలకొల్పబడి స్థానిక ప్రజల అవసరాల్ని తీర్చాలని ఆయన అన్నారు. దేశభక్తి, బాధ్యత ప్రతి పత్రికా నిర్వహణలోనూ అవసరమన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులు తమ హక్కులను సాధించుకోడానికి ట్రేడ్ యూనియన్ పద్ధతిలో వ్యవహరించడాన్ని ఆయన ప్రశంసించారు.

వైద్య, బార్ కౌన్సిళ్ళవలె ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు దానివలన పత్రికా రచన స్థాయి, సమర్థత, వర్కింగ్ జర్నలిస్టుల హోదా పెరగడమే కాక ప్రజాభిప్రాయాన్ని కోడీకరించడంలో వారు మరింతగా ఉపయోగపడగలరన్నారు.

హామర్షెల్డుతో ముర్రార్జీ సమావేశం

న్యూయార్క్, సెప్టెం 14

భారత ఆర్థికమంత్రి శ్రీ ముర్రార్జీ దేశాయ్ నిన్న ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్షెల్డును కలుసుకొన్నారు. ఆయనవెంట సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి అర్థర్ లాల్ ఉన్నారు. హామర్షెల్డు వీరుటునుండి నిన్న ఉదయమే యిక్కడికి తిరిగి వచ్చారు.

'ఆహారమండలాల్ని రద్దుపర్చాలి'

వర్తకుల సమావేశంలో తీర్మానం

కర్షక సలహా సమితులు ఏర్పాటు చేయాలని కూడా కర్షక మహాసభ అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెం 14

దేశంలో బియ్యం, గోధుమల విషయమై ఏర్పాటు చేయబడిన ఆహార మండలాల్ని రద్దుపరిస్తే ధాన్యాల ధరలు తగ్గుముఖం పడ్తాయని యీవేళ ఇక్కడ ముగిసిన ఆంధ్రప్రదేశ్ గ్రెయిన్-సీడ్స్ వ్యాపారస్తుల ప్రథమ మహాసభలో అభ్యర్థించబడింది.

గోధుమలకు, బియ్యానికి ఆహార మండలాలు ఏర్పాటుచేయడం వ్యవసాయదారులకు, కొనుగోలుదారులకు లాభదాయకం కాకపోగా రేట్లతేడా వల్ల దొంగరవాణాలకు ప్రోత్సహిస్తున్నట్లవుతున్నదనీ కృత్రిమ ధరల స్థాయిలవల్ల ఆహారధాన్యాల ఉత్పత్తికికూడా ప్రోత్సాహం లభించదనీ యీ మహాసభలో పాల్గొన్నవారు భావించారు.

మైసూరు, బొంబాయి, యు. పి, మధ్యప్రదేశ్, ఢిల్లీల్లోవలె ఆహార ధాన్యాలపై కొనుగోలు పన్నుగాని, అమ్మకంపన్నుగాని ఉండరాదనికూడా తీర్మానించబడింది. జీవిత ప్రధాన అవసరాలగు ఆహార ధాన్యాలపై అమ్మకం పన్ను విధించడం హేతువాదదూరం కాగల విషయమని తీర్మానంలో పేర్కొనబడినది. వివాదాస్పదమైన దనం చెల్లింపు విషయంలో అపీలు పరిష్కారము కాకపోయినా అప్పీలేటు అథారిటీ స్టే ఆర్డర్ జారీ చేయడం నిర్బంధిస్తూ రాష్ట్ర సాధారణ అమ్మకం పన్ను చట్టంలోని 19 (బి) సెక్షన్ సవరింపబడాలని సూచించబడింది.

మాస్టర్ రోల్స్ (హాజరు పట్టీలు) ప్రకారం బియ్యపు మిల్లులమీద కొనుగోలు పన్ను విధించే విధానాన్ని తక్షణమే విరమించాలని మరో తీర్మానంలో ప్రభుత్వానికివిజ్ఞప్తి చేయబడింది.

వ్యాపారస్తుల దుకాణాల్ని పరిశీలిస్తూ అమర్యాదాకరంగా అమ్మకం పన్ను అధికారులు ప్రవర్తిస్తున్న విషయంపై అటువంటిపరిణామాలు తొలగించాలని వ్యాపారస్తులు కోరుతున్నారు

అక్టోబరు 1 నుండి మెట్రిక్ వెయిట్లు అమలుపరుస్తున్నందుకు సభవారు హర్షిస్తూ సలహాసంఘములో వ్యాపారప్రతినిధులు కూడా చేర్చాలని కోరారు మార్కెట్లో వంద రూపాయల అమ్మకంమీద వసూలు చేయబడుతున్న నాల్గణాల మార్కెటు రుసుమును రెండణాలకు తగ్గించాలనీ ఒక మార్కెటునుండి మరో మార్కెట్టుకు సరుకు కదుల్తున్నప్పుడెల్లఫీజువసూలుచేయడం ఉండరాదనీ ఈ రుసుములవల్ల వచ్చే ఆదాయాన్ని మార్కెట్ల అభివృద్ధికే వినియోగించాలనికూడా తీర్మానించబడింది

వ్యాపారస్తుల సమితిసమర్పణలు

ఈవేళటి సమావేశంలో దాదాపు 22 మంది ప్రతినిధులు పాల్గొంటూ వ్యాపారస్తుల కష్ట నష్టాలపట్ల మంత్రుల నిర్లక్ష్యవైఖరిగురించి ప్రభుత్వాధికారులఅమచూర్ తత్వపువైఖరిని గురించి విమర్శించారు. వ్యాపారస్తులు రెండుతరహాల అశాంతి పుస్తకాలు నిర్వహిస్తున్నారనీ ముఖ్యమంత్రి వ్యాపారస్తులు పన్నులు ఎగవేస్తున్నారని హోంమంత్రి అన్నందుకు వారు ఆగ్రహం వెల్లడించారు. బియ్యంమిల్లుల మస్టర్ రోల్స్ సమస్య మీద జంటనగరాల్లో అక్కాయిపన్ను మీదకూడా పలువురు ఉపన్యసించారు

....—

తిరుపతిలో దుకాణదారుల హడ్తాళ్

తిరుపతి, సెప్టెం 14

పదిహేనువేలకు మించిన జనాభాగల అన్ని మునిసిపల్ నగరాల్లోను అక్కాయిపన్ను విధించడానికి ప్రభుత్వం నిశ్చయించడంకు నిరసనగా యీవేళ తిరుపతిలోని అన్ని దుకాణాల యజమానులు హడ్తాళ్ చేశారు.

సోషలిస్టు ఉద్యమ రజతోత్సవం

వచ్చేపడు పి. ఎస్. పి. జరుపుకొంటుందని అశోకమెహతా

మద్రాసు, సెప్టెం 14

ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాల్ని అమలులో పెట్టేటట్లు దీక్షతమైకొనాలని ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ అశోకమెహతా, ఎం పి. నిన్న తమిళనాడు పి. ఎస్. పి. మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

దేశంలో సోషలిజం ఉద్యమ రజతోత్సవాన్ని వచ్చేపడు పి ఎస్. పి. జరుపుకొంటుందని శ్రీ మెహతా అన్నారు.

.....

కళాశాలవిద్యార్థిని ఆత్మహత్య

మచిలీపట్నం, సెప్టెం 14

మాజీ శాసన సభ్యుడు శ్రీ జి. ఆంజనేయులు కుమార్తెయైన గుండాబత్తుల శాంతకుమారి అవే హిందూ కళాశాల విద్యార్థిని సైనైడ్ ప్రయోగించి ఆత్మహత్య చేసుకొన్నది.

ఆమె తన మేనమామను ప్రేమించగా అతడు ఆమెను వివాహం చేసుకోలేదనీ, దానితో ఆమె ఆత్మహత్య చేసుకొన్నదనీ తెలుస్తున్నది.

పనినిబట్టి కనీస వేతన నిర్ణయం

ప్రెస్ వర్కర్ల విషయమై ముద్రాపకుల అభ్యర్థన: "ప్రింటింగ్ టెక్నాల జీస్కూలు ఏర్పాటుకావాలి"

హైదరాబాద్, సెప్టెం 14

ముద్రణాపరిశ్రమలో నిపుణులైన కార్మికులకు శిక్షణ గరపడానికి వీలుగా ప్రింటింగ్ టెక్నాలజీ పాఠశాలను ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్రప్రభుత్వాన్నికోరుతూ ముద్రాపకుల మహాసభలో తీర్మానించబడింది. ఈ పాఠశాలలో చదివేవారికి స్టయిపెండ్లు ఇవ్వాలనికూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తేబడింది

ముద్రణాపరిశ్రమలో పని చేసే కార్మికునికి కనీస వేతన నిర్ణయము అతడు చేసే పనినిబట్టిఉండాలని ఒక తీర్మానం చేయబడింది. ఈ కనీస వేతనాల నిర్ణయానికై ప్రాంతీయ ముద్రాపకుల సంస్థల ప్రతినిధులతో ఒక కమిటీని వేయాలనికూడా కోరారు.

మిల్లులు నిర్ధారించిన ధర కన్న అత్యధిక ధరకు పేపరు అమ్మడము జరుగుతున్నదనీ, పేపర్ పంపిణీకి పూనుకొనే సంస్థలకు రాష్ట్రంలోని రెండు పేపరు మిల్లుల్లో ఉత్పత్తిఅయ్యే కాగితం అధిక భాగాన్ని కేటాయించాలనీ కూడా అభ్యర్థించబడింది.

ప్రభుత్వ పుస్తకాల ముద్రణ విషయంలో ఫలానా టైపు కావాలని పట్టుపట్టరాదనీ, అధికారులు తయారు చేసిన రేట్ల పెడ్యూలును బహిరంగపరచాలనీ ముద్రాపకుల సభ కోరింది.

ప్రభుత్వ ముద్రణ వ్యవహారాలను పాధ్యమైనంతవరకు - ముద్రాపకులు నిర్వహించగలంత మేరకు- రాష్ట్రములోనే నిర్వహించే ఏర్పాట్లు చేయాలని అభ్యర్థించారు.

ప్రభుత్వం ప్రింటింగ్ బిల్లుల్ని చెల్లించడంలో ఆలస్యం జరుగుతున్నదనీ కనీసం బిల్లు చేరిన 15 దినాల్లో 90 శాతం చెల్లింపు జరిగేట్లు చూడాలనీ కోరబడింది. మొత్తం చెల్లింపు పరిశీలనతర్వాత కనీసం రెండునెలల్లోగా జరగాలని సూచించారు

ఏ ఆవరణనుగాని ఫ్యాక్టరీగా ప్రకటించే అధికారం ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరుకు ఇస్తూయీమధ్య సవరింపబడిన ఫ్యాక్టరీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని వీరు కోరారు.

మొత్తంమీద 12 తీర్మానాలను ముద్రాపకుల మహాసభలో ఆమోదించారు.

(యు. పి. ఐ)

రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడుగా శ్రీసంపత్ ఎన్నిక

ప్రధాన కార్యదర్శిగా తిరిగి శ్రీ జి. రామారావు

విజయవాడ, సెప్టెం 14

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడుగా శ్రీ ఆర్. సంపత్ (ఇండియన్ ఎక్స్ ప్రెస్ హైదరాబాద్ స్టాఫ్ విలేఖరి) నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తిరిగి ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. రామారావు ఎన్నుకోబడ్డారు.

రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టులరెండో వార్షిక సమావేశంలో ఇతర కార్యకర్తలుగా ఎన్నికైనవారు వీరు:

వి. సోమయాజులు (ఉపాధ్యక్షుడు), వి. హనుమంతరావు (కోశాధిపతి), బి. నాగేశ్వరరావు, వి సుబ్రహ్మణ్యం (సంయుక్త కార్యదర్శులు), వి. ఆర్. బొమ్మారెడ్డి, ఎం చంద్రశేఖరం, జి. సీతారాం, ఎం. హన్మంతరావు, ఎం. కె. మూర్తి, ఘటిభూషణరావు, జి. సుబ్బారావు, లక్ష్మీనారాయణ, వి. వి. రామారావు (కార్యవర్గ సభ్యులు) (యు పి ఐ)

త్రిపురాలో 25 ఎకరాల పరిమితి

న్యూఢిల్లీ, సెప్టెం 14

త్రిపురలో స్వయంసేద్యానికి భూమి పరిమితిగా 25 ఎకరాలను నిర్ణయించాలని త్రిపుర మంత్రిమండలి నిర్ణయించినది. సమావేశానికి కేంద్ర హోంమంత్రి శ్రీ పంత్ అధ్యక్షతవహించారు.

కర్షక సలహా సమితులు

ఈవేళ సభకు వ్యవసాయమంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రస్తుత వ్యవసాయ వ్యవస్థల కృషిని సమీకరించడానికి సరైనవిధానాల్ని నిర్ధారించేందుకు మంత్రులకు సలహా ఇవ్వడానికి వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిల్లో వ్యవసాయ పరపతి బోర్డుల్ని ఏర్పాటు చేయాలనికూడా కర్షక మహాసభ కోరింది.

ఈ ప్రణాళికలోనే పోచంపాడు ప్రాజెక్టు

గోదావరి నదిపై ఆదిలాబాద్ జిల్లాలో పోచంపాడు ప్రాజెక్టునిర్మాణాన్ని యీ రెండో ప్రణాళికలోనే చేపట్టాల్సిందిగా నేడు కర్షక మహాసభ కోరింది. ఈ ప్రాజెక్టు ప్రథమదశను 15 కోట్ల వ్యయంతో ముగిస్తే తెలంగాణ అయిదు జిల్లాల్లో కొన్ని లక్షల ఎకరాలు సాగుకు రాగలవని తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రోత్సాహక కల్పన అవసరం

కర్షకుల్లో అధికోత్పత్తిపట్ల గల ప్రోత్సాహానికి అనుకూలమైన వాతావరణాన్ని వారు ఆశించారు.

ఫారం వస్తువుల ఫ్లోర్ ధరలను ఎప్పటికీ నిర్ణయించకపోవడంతోపాటు ఒక వంక ధరలు తగ్గించజూడడం, ఉత్పత్తి నాణ్యతను దృష్టిలోఉంచుకోకుండా మిగులు ఉత్పత్తిధాన్యపు తొలగించజూడడం ప్రస్తుత ఉత్పత్తి స్థితికి దెబ్బగా పరిణమిస్తున్నట్లు తీర్మానంలో వివరించబడింది.

ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలు

ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీల స్థాపన కూడా ప్రణాళిక ముఖ్యాంగముగా చేపట్టాలని కర్షక మహాసభ తీర్మానించింది. మిగులు రాష్ట్రంగా వ్యవసాయోత్పత్తికి ప్రధానంగా ఎక్కువ ఫెర్టిలైజర్లు వాడే రాష్ట్రం కనుక, ఆంధ్రప్రదేశ్‌లో ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రాధాన్యమివ్వాలని పేర్కొనబడింది.

సేద్యానికై పారుదల నీటి ఖర్చు కన్న, పంపింగ్ నీటి ఖర్చు ఎక్కువ కాబట్టి వ్యవసాయానికి ఉపయోగించే ఆయిల్‌పై పన్నులు విధించరాదని మరో సూచన కావించబడింది.

వ్యవసాయ, పశువైద్య కళాశాలలో రైతు యువకులకు ఎక్కువ ప్రవేశం, సబ్సిడైజ్డ్ రేట్లకు గ్రామాల విద్యుదీకరణ, పన్నుల తగ్గింపు, భూమి సారం, సర్వేపటం తయ్యారీ, తగు బుణాలు, గ్రాంట్లు (బాపులకై), కీటక నిరోధం మున్నగు అంశాలపైకూడా తీర్మానాలు చేయబడ్డాయి.

పంట, పశువుల భీమా

ఈసాయింత్రం శ్రీ పి. తిమ్మారెడ్డి కర్షక మహాసభలో ప్రసంగిస్తూ పంటలు, పశువుల భీమా విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఇందుకై పథకాల తయ్యారీకి అప్పుడే నేషనల్ రిసర్చ్ కౌన్సిల్ డైరెక్టరు డా॥పి. ఎస్. లోకనాథన్, మద్రాసు స్టాటస్టీషియన్ డా॥బి నటరాజన్‌లను ముఖ్యమంత్రి కోరినట్లు ఆయన వెల్లడించారు.

మంత్రుల్లో 90శాతంరైతులే

ఈఉదయం కర్షక మహాసభలో విద్యామంత్రి శ్రీ ఎస్. బి పట్టాభిరామారావు ప్రసంగిస్తూ రాష్ట్ర మంత్రుల్లో 90 శాతం రైతులే కనుక రైతుల సమస్యలపట్ల వారికి ఎక్కువ శ్రద్ధాసక్తులున్నాయనితెలిపారు. అధికారులు కూడా మనవారే కాబట్టి వారిని దుయ్యబట్టడంవల్లలాభంలేదని ఆయన అన్నారు.

గ్రామాల్లో కక్షలు ఉన్నప్పుడే అవినీతికిపాల్పడిన అధికారులు తమ దుర్మార్గాలు కొనసాగించగలరనీ కాబట్టి వారిఆటకట్టింపునకై గ్రామాల్లోని ప్రజలు సమైక్యవడాలని విద్యామంత్రి ఉద్బోధించారు.

శ్రీయుతులు ఇ. వి. వి. రాఘవయ్య, బిక్కిన వెంకటరత్నం, బి వి. సుబ్బారావు, జి. సన్యాసిరావు, కె. వీరారెడ్డి, బి. రామిరెడ్డి, వేణుగోపాలరెడ్డి, జె సుబ్బారావు, యాదగిరిరెడ్డి కూడ ప్రసంగించారు.

సోషలిస్టు ఉద్యమ రజతోత్సవం

వచ్చేపడు పి. ఎస్. పి. జరుపుకొంటుందని అశోకమెహతా

మద్రాసు, సెప్టెం 14

ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాల్ని అమలులో పెట్టేటట్లు దీక్షతమైకొనాలని ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ అశోకమెహతా, ఎం పి. నిన్న తమిళనాడు పి. ఎస్. పి. మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

దేశంలో సోషలిజం ఉద్యమ రజతోత్సవాన్ని వచ్చేపడు పి ఎస్. పి. జరుపుకొంటుందని శ్రీ మెహతా అన్నారు.

.....

కళాశాలవిద్యార్థిని ఆత్మహత్య

మచిలీపట్నం, సెప్టెం 14

మాజీ శాసన సభ్యుడు శ్రీ జి. ఆంజనేయులు కుమార్తెయైన గుండాబత్తుల శాంతకుమారి అవే హిందూ కళాశాల విద్యార్థిని సైనైడ్ ప్రయోగించి ఆత్మహత్య చేసుకొన్నది.

ఆమె తన మేనమామను ప్రేమించగా అతడు ఆమెను వివాహం చేసుకోలేదనీ, దానితో ఆమె ఆత్మహత్య చేసుకొన్నదనీ తెలుస్తున్నది.

మనము - మనతేయాకు

వాడకం, ఎగుమతుల వివరాలు

న్యూఢిల్లీ, సెప్టెం 14

జాతీయ ఆర్థికవ్యవస్థలో తేయాకు పరిశ్రమ ప్రముఖస్థానాన్ని ఆక్రమిస్తున్నది. సుమారు 10 లక్షల మంది కార్మికులకు ఉపాధి కల్పించడమే కాకుండా అది పరోక్షంగా భారతీయ ప్లయివుడ్, ఎనువు పరిశ్రమలకుకూడా తోడ్పడుతోంది.

భారతదేశపు ప్లయివుడ్ పరిశ్రమ ఏటా 7 కోట్ల 80 లక్షల చదరపు అడుగుల ప్లయివుడ్‌ను ఉత్పత్తి చేస్తోంది. కాగా అందులో 1954 లో 6 కోట్ల 40 లక్షల చదరపు అడుగుల ప్లయివుడ్‌ను అంటే నూటికి 82 వంతులు తేయాకు పరిశ్రమే వినియోగించింది అదే సంవత్సరంలో తేయాకు పరిశ్రమ 82 వేల టన్నుల ఎనువులను కొనుగోలు చేసింది ఇందులో 78 వేల టన్నుల (2.54 కోట్ల రూపాయల ఖరీదుగల) ఎనువులు స్వదేశంలో ఉత్పత్తి అయినవే.

1950 51 లో 8,042 లక్షల రూపాయల తేయాకు విదేశాలకు ఎగుమతి అయింది అంటే, ఆయేడు ఇండియానుంచి ఎగుమతి అయిన అన్ని రకాల సరుకుల విలువలో ఇది నూటికి 13 51 వంతులు. 19 7 లో 12,846 లక్షల రూపాయల తేయాకు ఎగుమతి అయింది; అంటే నూటికి 19 95 వంతులు.

1951-52 లో ఉత్పత్తి అయిన తేయాకులో 2,010 లక్షల పౌనుల తేయాకు స్వదేశంలో వినియోగించబడింది. 1953-54 లో 1,766 లక్షల పౌనుల తేయాకు, 1954-55 లో 1,800 లక్షల పౌనుల తేయాకు స్వదేశములో వినియోగించబడింది.

1961-61 వ సంవత్సరంలో 7,000 లక్షల పౌనుల తేయాకు ఉత్పత్తి చేయాలని లక్ష్యం నిర్దేశించబడింది, ఇందులో 4,700 లేక 5,000 పౌనుల తేయాకు విదేశాలకు ఎగుమతి చేయబడగలదని అంచనా.

లైఫ్ ఇన్స్యూరెన్సుకార్పొరేషన్ ఆఫ్ ఇండియా

యూనిట్: హైదరాబాద్ కోఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటి, హైదరాబాద్ (ద)

మా పాలసీహోల్డర్లు, ఏజంట్లు మరియు అభిమానులకు మా ఎల్. ఐ. సి. యూనిట్ హైదరాబాదు కోఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటి ప్రస్తుతము డివిజనల్ ఆఫీసు లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బషీర్‌బాగ్, హైదరాబాద్ ఆవరణలోగల దానిని 1958 సెప్టెంబర్ 15 వ తేదీనుండి "ఆంధ్ర ఇన్స్యూరెన్సు బిల్డింగ్స్" (ఫోన్ నెం. 6258) 156, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదుకు మార్చబడునని ఇందు మూలమున తెలియజేయుచున్నాము. పాలసీహోల్డర్లు, ఏజంట్లు పంపు డబ్బు మరియు ఉత్తర ప్రత్యుత్తరములు ఇక ముందునుంచి యూనిట్ నూతన అడ్రసుకు పంపించగలరని కోరుచున్నాము.

పాలసీ హోల్డర్ల సౌకర్యమునకుగాను యీ యూనిట్ యొక్క సమస్త శాఖను పై నుదాహరించిన తేదీ అనగా 1958 సెప్టెంబరు నుండి ఇంటిగ్రేటెడ్ బ్రాంచి ఆఫీసు, ఆఫ్ ది లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మూసాబిల్డింగ్, తిలక్ రోడ్, హైదరాబాదునందు ప్రారంభించబడును ప్రస్తుత పనుల్ని యేర్పాట్లకు తగిన హైదరాబాదు, సికింద్రాబాదు బ్యాంకులలో అదనముగా తెరువబడును.

1. హైదరాబాద్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్. బ్రాంచి ఆఫీసు: అడిగ్‌మెట్, హైదరాబాద్.
2. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్. బ్రాంచి ఆఫీసు: మదీనా బిల్డింగ్స్, పత్తర్‌గట్టి, హైదరాబాద్.
3. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్. బ్రాంచి ఆఫీసు: రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

ఎల్. సి. సాగర్,
డివిజనల్ మేనేజర్.

సిద్ధ మకరధ్వజ మాత్రలు

వీనియందు బంగార మధికముగా కలియును. కావున క్షయ, దగ్గు ఆయాసము, అతిమూత్రము, మధుమేహము, శుక్రనష్టము, నపుంసకత్వము మొదలగు వ్యాధులను నిశ్చయముగ నశింపజేయును. మరియు పక్షవాతము, జీర్ణించిన సవాయి వ్యాధులు, జీర్ణించిన సెగ వ్యాధులు, బలహీనత వాత వ్యాధులు, ఉన్మాదము అజీర్ణము, శుష్కించుట, మొదలగు వ్యాధులను ఉపశమింప జేయును. రక్త శుద్ధిని జేయును. శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును కలిగించును. ఇంత యేల? సమస్త వ్యాధులను నశింపజేయుననుటలో నెంత మాత్రము సందేహము లేదు.

వీనిని రా ఔషధముగ సేవించునెడల భోజనమైన పెంటనే తాంబూలముతో సేవింపవలయును. ఇది నాడికి పుష్టిని కలిగించును రక్తవృద్ధిని రక్త శుద్ధిని జేసి నరములకు బలమును కలిగించుటలో శ్రేష్ఠమైనదగుటచే శుక్ర దోషములను ఆర్తవ దోషములను పోగొట్టి సంతానము లేని వారికి గూడ సత్సంతానము కలిగించును. సవాయిగాని సెగగాని జీర్ణించుటచే, కలిగిన ఋతుశూల గర్భ స్రావములు, నేత్రములు ఎఱ్ఱగ నుండుట. శరీరము వెచ్చగ నుండుట, చేతులు

మెట్రికు పద్ధతిని యిప్పుడే ఎందుకు అమలు పరచాలి?

రచన: శ్రీ కె. ని. వెంకటాచలం

(వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వ శాఖ జాయింటు సెక్రటరీ, న్యూ ఢిల్లీ)

రాష్ట్రప్రమాలను సెంటిగ్రేడు డిగ్రీలలోను, వర్షపాతాన్ని మిల్లిమీటర్లలోను ప్రకటించడం 1957 జనవరి నుంచి పరిపాటి అయింది. 1957 ఏప్రిలులో దశాంశ నాణెముల పద్ధతి అమల్లోకి వచ్చింది. ఈ కొత్త పద్ధతి కింద రూపాయి లోగడవలె 16 అణాలు, 64 కాసులు, 192 పైసల కింద గాక 100 నయాపైసల కింద విభాగించబడింది. 1958 అక్టోబరునుంచి కొలతలు తూనికలకు కూడా దశాంశ పద్ధతిపై రూపొందించబడిన మెట్రిక్ పద్ధతి అమలులోకి రానున్నది ఈ మార్పులన్నీ పది సంవత్సరాల కాలంలో అనగా 1966 నాటికి కొలతలు, తూనికల విషయంలో తీసుకురాదల్చిన స్థూల సంస్కరణలో విభాగాలు.

ఆర్థిక పునర్నిర్మాణ కృషి కొనసాగుతూ, అనేక ప్రాజెక్టులకు ధనం అత్యవసరంగా వున్న) యీ సమయంలోనే ఈ మార్పులెందుకని అనేకమంది ఆశ్చర్యపోతున్నారు. మరికొందరు ఈ సంస్కరణ అవసరమేనని అంగీకరిస్తూ, విదేశీయమైన మెట్రికు పద్ధతిని అమలు పరిచేకంటే, మన భారతీయ పద్ధతినే క్రమబద్ధం చేయకూడదా? అని అంటున్నారు. ఈ మెట్రిక్ పద్ధతిని పుస్తకాలుండి [illegible] రోజున ప్రవేశపెడతారనీ, అందువల్ల అనేక యిబ్బందులకు లోనుకావలసి వస్తుందనీ ప్రజలలో అనేకమంది భయపడుతున్నారు.

క్రమబద్ధం చేయవలసిన అవసరం

భారత దేశంలో 190 భిన్నరకాల శేర్లు, మణుగులు, అనేకరకాల కొలత పాత్రలు వాడుకలో వున్నవంగతి అందరికీ తెల్సినదే. కొలత పాత్రలు, తూనికరాళ్ల విషయంలో యీరకం వ్యత్యాసాలు మనదేశంలో అనేకశతాబ్దాలుగా వుంటున్నాయి. అన్నిటికంటె పెద్దచిక్కు ఏమిటంటే తూనికరాళ్లు, కొలత పాత్రలు, కొలబద్దలకు ఒక సమగ్రమైన పద్ధతి లేకపోవడం, అనేక రకాల కొలతపాత్రలు, తూనికరాళవల్ల అనేక యిబ్బందులు వస్తున్నాయి. అవి మోసం, దగా, తదితర దుర్బారాలకు దారితీస్తున్నాయి.

వస్తువులను ఏ యూనిట్లలోఅమ్మకారో వాటి సంగతి మనకు పూర్తిగా తెలియకపోతే వర్తక వ్యాపారరంగాలలోనేమి, దైనందిన కార్య కలాపాలలోనేమి చిక్కులు తప్పవు. ఇంతేగాక ఒకే వస్తువు పౌనుకులోను, శేర్లలోను ముద్రాను శేర్లలోను, స్థానికంగా వాడుకలో వున్న శేర్లలోను అమ్మడంకద్దు. ఈ వ్యత్యాసాలు యింతటితో ఆగలేదు. ఒకేవస్తువు ఒకచోట తూనిక పద్ధతిలోను, మరొకచోట కొలతపద్ధతిలోను విక్రయించబడుతూవుంటుంది. ఇవికూడా అన్నిచోట్ల ఒకే ప్రమాణంలో వుండవు.

కొలతలు, తూనికలకు సంబంధించినంత వరకూ వ్యత్యాసాలు పనికిరావు. విద్య, వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్ర రంగాలలోను, పరిశ్రమలలోను, క్రయ విక్రయ లావాదేవీలలోనుఅడుగడుక్కీ కొలతలు, తూనికలతో పని వుంటుంది. దేశానికంతకూ ఒకే నామాలు పద్ధతి వున్నట్లు కొలతలు, తూనికలకు కూడా ఒకే ఒక్రమబద్ధమైన పద్ధతి వుంటే ఈ గందరగోళముండదు.

ఏది సక్రమ పద్ధతి?

ఈ అవసరాన్ని గుర్తిస్తే, ఉచితమైన పద్ధతిని నిర్ణయించుకోవచ్చును. అట్టి పద్ధతి యీ క్రింద లక్షణాలను కలిగి వుండాలి. అది సులభంగాను, తేలికగా అర్థమయేటిదిగాను, అమలు పరిచేదిగాను వుండాలి. ఒకే యూనిట్టును ఆధారంగాచేసికొనితమానంలోయూనిట్లనునిర్ణయించాలి. అప్పుడేపరస్పరసంబంధంగల సమగ్రపద్ధతి రూపొందుతుంది. గరిష్ఠ, కనిష్ఠ ప్రమాణాలు కొలతలకు, తూనికలకు, కొలతపాత్రలకు ఒకే రీతిలో సులభక్రమంలో వుండాలి. జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో సులభంగా వుపయోగపడేట్లుగా వుండాలి. ఒక్కముక్కలో చెప్పాలంటే ఈ పద్ధతి శాస్త్రబద్ధంగాను, క్రమరూపంలోను వుండి అంతర్జాతీయంగా అవగాహన చేసుకొనేట్లుగా వుండాలి.

భారతీయుల పద్ధతుల పరిశీలన

ఒక సమగ్రమైన పద్ధతిని ఎంచుకోదల్చినప్పుడు, ముందుగా దేశీయ పద్ధతులను పరిశీలించాలి. అవర్ణనీయమైనదని చెప్పకోదగ్గ ఏ ఒక పద్ధతి కూడ మన దేశంలోలేదు. తూనికలకు చట్టరీత్యా వున్న శేర్లు, పౌనుల మానాన్ని మనం వాడుతున్నాము. దేశీయమైన ఈ శేరుకు 80 తులాలు తూలనికి 180 గ్రెయినులు, 40 శేర్లు ఒక మణుగు. ఈ శేరు మళ్లీ అనేక వరుస సమభాగాలుగాచటాలు, లేక శేరులో 1/16 వంతు, లేక 5 తులాల వరకూ విభజించబడింది. అతర్వాత 2 1/2 తులాలు, 1 1/4 తులాల వరకూ వెళ్లింది. న్యాయశాస్త్రరీత్యా చేసిన నిర్ణయం ప్రకారం గజానికి మూడు అడుగులు, 36 అంగుళాలు, ఫర్లాంగుకు 220 గజాలు, మైలుకు 8 ఫర్లాంగులు.

"మూడు"ను ఆధారంగా తీసుకుని వెయ్యి 'మూడులు' ఒక సేరు అని నిర్ణయించాలని కొందరంటున్నారు. ఇప్పుడు సేరుకు మూడులు 960. అయితే శేషవశాంశ సంఖ్యలపరంగా విభాగించబడి, వాడుకకు తేలికగా వుంటుందని వారంటున్నారు. అంటే ప్రస్తుతమున్న తులాలు, చటాకులు, మణుగులు వాడుకలోనుంచిపోతాయి.

కొలతలలో గజము విషయంలో యిబ్బందులు యింకా ఎక్కువ. గజాన్ని దశాంశ పద్ధతిలో విభాగిస్తే అడుగు, అంగుళాలు వేరుగా వుంటాయి. అలా విభజించకపోతే ఇప్పటి అయోమయ పరిస్థితే వుంటుంది. ఇంతేగాక గజం బ్రిటిషు కొలమానానికి చెందినది కాబట్టి దానిని మనం మార్చడానికి వీలులేదు. మనదేశీయ పద్ధతులు అసమగ్రమైనవి, పరిమితమైనవి కాబట్టి అందులో ఒక్కటి పనికిరాదు.

పోతే అంతర్జాతీయస్థాయిలో వాడుకలోవున్న ఒక పద్ధతిని ఎంచుకోవాలి. అంతర్జాతీయ రంగంలో రెండు పద్ధతులు అమలులోవున్నాయి. ఒకటి అడుగు- పౌండు పద్ధతి. బ్రిటను, అమెరికా, కామన్‌వెల్తుదేశాలలో వాడుకలో వున్నది. మెట్రికు పద్ధతి ప్రపంచంలోని అన్ని దేశాలలోను వాడుకలో వున్నది. ఇంతేగాక దానిని బ్రిటను, అమెరికా, కామన్వెల్తు దేశాలు గుర్తించాయి.

అడుగు - పౌండు పద్ధతి

ఈపద్ధతిలో ముఖ్యమైన యూనిట్లు పౌండు, గజము, గ్యాలను, పౌండుకు 16 ఔన్సులు, 7000 గ్రెయినులు 14 పౌనులు 1 స్టోను, 28 పౌనులు ఒక క్వార్టరు, 112 పౌనులు ఒక హండ్రెడు వెయిటు, 20 హండ్రెడు వెయిట్లు ఒక టన్ను. గ్యాలనుకు 4 క్వార్టులు, లేక 8 పింట్లు, 116 ఔన్సులు, 1280 డ్రాక్మాలు; యిలా వున్నాయి. అమెరికాలో అడుగు - పౌండు మానం వాడుకలోవున్నా యూనిట్లు భిన్నంగా వున్నాయి. ఉదాహరణకు టన్నుకు 2,000 పౌనులు, హండ్రెడు వెయిటుకు 100 పౌండ్లు, గ్యాలనుకు 128 ఔన్సులు. బ్రిటిషు యూనిట్లయిన మీటరు, 'గ్రాము' లిటర్‌లముందు అరు రకాల పరిమాణాలను తెలిపే మాటలుంటాయి. అవి యివి: కిలో (1,000), హెక్టో (100), డెకా (10), డెసి (1/10), సెంటి (1/100), మిల్లి (1/1000). మన అవసరాలన్నింటినీ తీర్చగలది మెట్రికు పద్ధతి ఒక్కటే.

మారకపు జంత్రీ: మెట్రిక్ పద్ధతి

1 కిలోగ్రాము	...	1 శేరు, 1 చటాకు
1 మెట్రికుటన్ను	...	27 మణుగులు
1 మీటరు	...	1 గజము, 3 అం.
1 కిలోమీటరు	...	5 ఫర్లాంగులు
1 హెక్టేరు	...	2½ ఎకరాలు
1 లిటర్	...	22 గ్యాలన్లు

చట్టబద్ధమైన కొలత పాత్ర లేదు. అందువల్లనే ఏ ప్రాంతానికి ఆప్రాంతానికి రకరకాల కొలతపాత్రలు వాడుకలోకి వచ్చాయి. వైశాల్యపు కొలతలు, మన పరిమాణపు కొలతలుకూడ యీ విధంగానే వుంటున్నాయి.

అంటే దేశమంతటికీ ఉపయోగించగల ఒకేరకం పద్ధతి మనదేశంలో లేదు. 1867 వ సంవత్సరములో భారత ప్రభుత్వం కొలతలకు, తూనికలకు ఒకే పద్ధతిని రూపొందించడానికి ప్రయత్నించినప్పుడు యిట్టి చిక్కులే ఎదురైనందున ఆ ప్రయత్నాన్ని మానుకున్నారు. ఇప్పటికి అప్పటికి ఎక్కువ తేడాలేదు.

ఏతావతా తేలిందేమంటే మన దేశీయ పద్ధతులను ఆధారంగా చేసుకొని ఒక కొత్త పద్ధతిని రూపొందించనైనా రూపొందించాలి. లేకపోతే అంతర్జాతీయంగా వాడుకలోవున్న పద్ధతినైనా అనుసరించాలి. ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్నపారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధులదృష్ట్యాకొత్త పద్ధతినిరూపొందించడంసాధ్యంకాదు.

మానం, అమెరికను మానం పైకి ఒకటిగా కన్పించినా అవి రెండూ భిన్నమైనవి

అడుగు - పౌండు పద్ధతి సులభమైనదిగాదు. తేలికగా అర్థంకాదు లెక్కింపుకు వీలుగాలేదు. అడుగు-పౌండుకు పరస్పర సంబంధం లేనందున యూనిట్లు క్రమం వరుసలో లేనందున అది మనకు వుపయోగించదు.

మెట్రికు పద్ధతి

మెట్రికు పద్ధతిని పరిశీలిద్దాం. దీని ప్రాథమిక యూనిట్టు మీటరు. దీని నుంచే యీ పద్ధతికి మెట్రికు పద్ధతి అన్న పేరు వచ్చింది.

ఒక కిలోగ్రాము నీరు అక్రమించిన ఘన పరిమాణము ఒక లిటర్. కిలోగ్రాము ఒక ఘన డెసి మీటరు నీటియొక్క బరువు. లిటర్, ఘన డెసిమీటరు దాదాపుగా ఒకటి. ప్రతి యూనిట్టు దానికింది యూనిటుకంటె పదిరెట్లు ఎక్కువ. ప్రతి దశాంశానికి ముందు ఆ యూనిటు పరిమాణాన్ని తెలిపేమాట వుంటుంది. ప్రాథమిక యూనిట్లయిన మీటరు, 'గ్రాము' లిటర్‌లముందు అరు రకాల పరిమాణాలను తెలిపే మాటలుంటాయి. అవి యివి: కిలో (1,000), హెక్టో (100), డెకా (10), డెసి (1/10), సెంటి (1/100), మిల్లి (1/1000). మన అవసరాలన్నింటినీ తీర్చగలది మెట్రికు పద్ధతి ఒక్కటే.

ఇప్పుడు మార్పెందుకు?

భారత దేశానికంతకూఒకే పద్ధతిని అమలు జరపాలంటే మెట్రికు పద్ధతి ఒక్కటే శరణ్యం. ఈ విషయాన్ని అంగీకరిస్తే దానిని ఎప్పుడమలు జరపాలన్న విషయాన్ని చర్చించవచ్చు. ఇన్ని సంవత్సరాలుఆగగలిగినప్పుడు యిప్పుడింత తొందర ఎందుకు? మన దేశంలోని ప్రస్తుత పరిస్థితులే ఆప్రశ్నకు సమాధానం చెపుతాయి.

భారతదేశం ద్వితీయ పంచవర్ష ప్రణాళికద్వారా పారిశ్రామిక విప్లవాన్ని సాగిస్తున్నది. కొలతలు, తూనికల పద్ధతికి పరిశ్రమల సాంకేతిక పురోభివృద్ధికి నన్నిహిత సంబంధమున్నది. పారిశ్రామిక పురోభివృద్ధి కృషి ఒక దశనుదాటిన తర్వాత ఈ మార్పు ప్రవేశపెడితే క్లిష్టపరిణామాలు ఏర్పడడమేగాక డబ్బు ఖర్చుకూడా ఎక్కువవుతుంది. పారిశ్రామికంగా విశేషాభ్యున్నతిని సాధించినబ్రిటను, అమెరికాలు కొలతలు, తూనికలకు ఏకపద్ధతి కింద మెట్రికు పద్ధతిని ప్రవేశపెట్టలేకపోవడానికి యిదే కారణం. భారత దేశంలో పరిశ్రమల అభివృద్ధి కృషి యిప్పుడే ప్రారంభమైంది. మెట్రికు పద్ధతిని యిప్పుడు అమలు జరపకపోతే ప్రస్తుతం వున్న పద్ధతి అనేక పెద్ద యిబ్బందులకు దారితీస్తుంది. ఎప్పటికైనా మెట్రికు పద్ధతే మనకు శరణ్యం. 'శుభస్య శీఘ్రం' అన్నారు పెద్దలు ఆలస్యం చేస్తేఅధిక వ్యయంతప్పదు.

ఈ మెట్రికు పద్ధతిని అమలు జరపడానికి యిప్పటికే 90 సంవత్సరాల కాలయాపనయింది. 1870 వ సంవత్సరంలోనే అప్పటి ఇండియా ప్రభుత్వం దీనిని అమలు జరపాలనుకున్నారు. అందుకవసరమైన శాసనాన్ని నిర్మించారు. అయితే కొన్నిబ్రిటిషు వాణిజ్యవర్గాలు దీనిని వ్యతిరేకించినందున అంటే అగిపోయింది.

1947 లో భారత దేశానికిస్వాతంత్ర్యం వచ్చిన తర్వాతే ఈ సమస్య మళ్ళీపైకి తీసుకుబడింది. దీనన్నింటినీ జట్టి మెట్రికుపద్ధతిని అమలు జరపడానికి ఇదే మంచితరుణమనిపించింది.

మెట్రికుపద్ధతిని పుస్తకాలుండి ఒక్క రోజున ప్రవేశ పెట్టడం సాధ్యంకాదు. ఈ మార్పు మధ్యలో నిల్చిపోకుండా సాఫీగా కొనసాగేట్లుచదలవారీ కార్యక్రమం అవసరం. దైనందిన కార్యకలాపాల విషయంలో ఈ మార్పును త్వరగా ప్రవేశపెట్టవచ్చును గాని సాంకేతిక రంగంలో యిది సాఫీగా అమలు జరగడానికి 10 సంవత్సరాలు పడుతుంది. పూర్తిమార్పు 10 సంవత్సరాలలోగా జరగాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

మహారాష్ట్రలోని ఒక ప్రశాంత దృశ్యం. సూర్యాస్తమయ సమయాన పర్వత బయళ్లలో గొర్రెల మందను కుళ్లిస్తుకుంటున్న గొర్రెల కాపరి.
ఇండియాలోని అనేక ప్రాంతాలలో గొర్రెల పెంపకమే అనేకమందికి జీవనాధారం.

మూడవ స్పూత్నిక్ అంతరిక్షంలో యెంతకాలం ఉంటుంది?

వై. మొరొజోవ్

కృత్రిమ ఉపగ్రహాలేగాని, సహజమైన ఉపగ్రహాలేగాని గ్రహాల చుట్టూ వాటి గురుత్వాకర్షణ ప్రభావాన్ననుసరించి, బాహ్యమైన మరొక శక్తి దాని పరిభ్రమణానికి అంతరాయాన్ని కలిగించనంతకాలం తిర్గుతూనే ఉంటాయని ఖగోళ విజ్ఞాన సూత్రాలవల్ల మనకు తెలియవస్తుంది.

కృత్రిమ భూఉపగ్రహానికి వాతావరణపు ఒరిపిడి ఇలాంటి బాహ్య శక్తిగా పనిచేస్తుంది. ఉపగ్రహం భూమిచుట్టూ యెంతకాలం తిరిగేదీనిపైననే ఆధారపడి ఉంటుంది. ఇప్పటివరకు యెగుత వేయబడిన కృత్రిమ ఉపగ్రహాలు అతిపలచనైన వాతావరణపు పొరల్లోంచి పయనిస్తూ వచ్చాయి అక్కడిసాంద్రతభూమ్మీది సాంద్రతలో నాలుగు వందల కోట్లలో ఒక భాగం ఉంటుంది. ఉపగ్రహం భూమిచుట్టూ తిరిగే నందర్భంలో భూమివైపు వచ్చే అతిచేరువస్థాయిలో వాతావరణపు ఒరిపిడిశక్తి చదరపు మీటర్‌లోరెండుగ్రాములకంటే మించి ఉండదు. అయినప్పటికిగూడా యీ ఒరిపిడి శక్తి ఉపగ్రహం యొక్క పరిభ్రమణంపైన తగినంత ప్రభావాన్ని కలుగజేస్తుంది. ఆ ప్రభావం వల్లనే ఉపగ్రహాలు భూమికి కూలిపోతూ ఉంటాయి.

వాతావరణపు ఒరిపిడి మూలంగా ఉపగ్రహపు పరిభ్రమణశక్తి (ఎనర్జీ) క్రమంగా భంగపడుతూ వస్తుంది. తత్ఫలితంగా దాని కక్ష్య కుంచుకుపోతూ భూతలానికి చేరువకు వచ్చేస్తుంది. ఇలా చేరువకు వస్తున్నకొద్దీ భూమిచుట్టూ ఒకసారి తిరిగి రావడానికి పట్టే కాలపరిమితికూడా తగ్గిపోతుంది.

కృత్రిమ భూ ఉపగ్రహాలు వాటి కక్ష్యలో భూమిచుట్టూ తిరిగే పద్ధతిలో ఒక విశిష్ట లక్షణం అగుపడుతుంది భూమిచుట్టూ ఉపగ్రహం తిరిగే కాల పరిమితి దాని కక్ష్య యొక్క వ్యాసరేఖపైన ఆధారపడి ఉంటుంది. అందువల్ల భూమిచుట్టూ తిరిగే కాల పరిమితి తగ్గుదలనుబట్టి కక్ష్యయొక్క కొలతలలో వస్తున్న మార్పులనూ, భూతలానికి ఉపగ్రహం యేస్థాయిలో ఉన్నదన్న విషయాన్నీ కొంతవరకు అంచనా వేయవచ్చును.

వాతావరణపు ఒరిపిడి మూలంగా కృత్రిమ ఉపగ్రహపు కక్ష్యయొక్క నీచస్థాయికంటే ఉచ్చస్థాయి త్వరిత వేగంతో తగ్గిపోతూవస్తుంది. తత్ఫలితంగా మొదట్లో అండాకారంలోఉండే కక్ష్య అంతకంతకూ గుండ్రని ఆకారాన్ని దాల్చుతుంది. వాతావరణపు ఒరిపిడి అధికమవుతూ చిట్టచివరికి ఉపగ్రహం వాతావరణపు దళసరి పొరల్లోకి ప్రవేశించి దగ్ధమైపోతుంది. ఉపగ్రహం భూమిచుట్టూ ఒకసారి తిరిగి వచ్చేకాలపరిమితి అతితక్కువ పరిమితికి అనగా 87.8 నిముషాలకు తగ్గినయినప్పుడు ఇలాజరుగుతుంది.

ఉపగ్రహం భూమిచుట్టూ యెంత కాలం తిరుగుతూ ఉంటుందన్న విషయం రెండు అంశాలపైన ఆధారపడి ఉంటుంది. వాతావరణపు ఒరిపిడి పరిమాణం అందులో ఒకటి. రెండవది భూమిచుట్టూ ఉపగ్రహం తిరిగి రావడానికి పట్టే కాలపరిమితి. వాతావరణపు ఒరిపిడి ప్రభావం యెంత తక్కువగాఉంటే, భూమిచుట్టు తిరిగి వచ్చే కాలపరిమితి యెంత యెక్కువగాఉంటే అంత యెక్కువకాలం కృత్రిమ ఉపగ్రహం భూమిచుట్టూ తిరుగుతూ ఉంటుంది.

ఉపగ్రహ పరిభ్రమణ వేగంపైన పడే వాతావరణపు ఒరిపిడి ప్రభావ తీవ్రత కక్ష్యయొక్క నీచస్థాయిపైనా, ఉపగ్రహంయొక్క బరువుపైనా ఆధారపడి ఉంటుంది. ఈ దిగువ నిచ్చిన సంఖ్యా వివరాలు కృత్రిమ ఉపగ్రహాలు అంతరికంలో ఉండే కాలపరిమితిపైన వాటి కక్ష్యలయొక్క నీచస్థాయిలు యెలాంటి ప్రభావాన్ని కలుగజేస్తాయో స్పష్టపరుస్తాయి. ఒక ఉపగ్రహంయొక్క కక్ష్య దాదాపు గుండ్రంగాఉండి దాని నీచస్థాయి 1,000 కిలోమీటర్ల యెత్తులో ఉండినట్లయితే అది భూమిచుట్టూ దాదాపు శాశ్వతంగా అంతరికంలో తిరుగుతూ ఉంటుంది. కక్ష్యయొక్క నీచస్థాయి గనుక 500 కిలోమీటర్ల యెత్తున ఉన్నట్లయితే, ఆ కృత్రిమ ఉపగ్రహం బరువు ననుసరించి అది అంతరికంలో రెండు మొదలుకొని యేడు సంవత్సరాలవరకు ఉంటుంది. ఉపగ్రహం కక్ష్య నీచస్థాయి 160 కిలోమీటర్లయెత్తే ఉన్నట్లయితే అదిభూమిచుట్టూ ఒకేపర్యాయం తిరిగి వచ్చి పడిపోతుంది.

ఉపగ్రహపుభారం అంత ముఖ్యమైన విషయంకాదు. అది నిర్మింపబడే రూపాన్ననుసరించి అది యెక్కువకాలం అంతరికంలో ఉండేటట్లుగా చేయవచ్చును.

ఈ విషయాలపైన ఆధారపడే ప్రథమ, ద్వితీయ ఉపగ్రహాలు అంతకాలం అంతరికంలో ఉంటూ భూమిచుట్టూ తిరిగాయి.

మొదటి కృత్రిమ ఉపగ్రహమూ, దాని వాహక రాకెట్టూ కక్ష్యలో ప్రవేశపెట్టబడినప్పుడు వాటి నీచస్థాయి, భూమిచుట్టూ తిరిగివచ్చేకాలపరిమితి ఒకేవిధంగా ఉంటూ వచ్చాయి. కాని వాటి బరువులలోని తేడాలమూలంగా ఇతరవైనాలుగు గంటల్లోనే అవి భూమిచుట్టూ తిరిగివచ్చే కాలపరిమితులలో తేడా యేర్పడింది. అందువల్లనే మొదటి కృత్రిమ ఉపగ్రహం అంతరికంలో 94 రోజులపాటు ఉండగా దాని వాహక రాకెట్ 60 రోజులు మాత్రమే ఉన్నవి.

కాని రెండవకృత్రిమ ఉపగ్రహం భూమిచుట్టూ 163 రోజులు తిరిగింది. భూమిచుట్టూ ఒకసారి తిరిగి రావడానికి రెండవ కృత్రిమ ఉపగ్రహం 103.7 నిముషాలు, అనగా మొదటి కృత్రిమ ఉపగ్రహంకంటే 7.5 నిముషాలు యెక్కువ కాలాన్ని తీసుకొంటూ ఉండడంవల్లనే అది అంతయెక్కువకాలం అంతరికంలో ఉండగలిగింది.

మూడవ కృత్రిమ ఉపగ్రహం దాదాపు మొదటి రెండు కృత్రిమ ఉపగ్రహాల కక్ష్యలనీచస్థాయిలుకలిగిన నంతటి నీచస్థాయిగల కక్ష్యలో ప్రవేశపెట్టబడింది కాని ప్రారంభంలో అది భూమిచుట్టూ తిరిగి వస్తూఉండిన కాలపరిమితి మాత్రం 106నిముషాలే ఈ కృత్రిమ ఉపగ్రహంయొక్క మరొక విశిష్టత దానియొక్క భారం యెక్కువకావడంవల్ల అది భూమిచుట్టూ తిరిగివచ్చే కాలపరిమితి రెండవ కృత్రిమ ఉపగ్రహంవిషయంలో కంటే యెక్కువ వేగంతో తగ్గుతూ వస్తుంది. మూడవకృత్రిమ ఉపగ్రహం భూమిచుట్టూ 500 దినాలకు (ఒక సంవత్సరాలకు) తక్కువగా కుండా తిరుగుతుందనీ, దాని వాహక రాకెట్టు దాదాపు ఆరు మాసాలపాటు తిరుగుతుందనీ మొదటి అంచనాల వల్ల తెలియవస్తుంది.

పంటలపోటీ పథకం

వచ్చే సారవా పంట కాలంలో మళ్లీ ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

వ్యవసాయోత్పత్తినిప్రోత్సహించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం అఖిల భారత పంటల పోటీ పథకాన్ని మళ్ళీ ప్రారంభించాలని నిశ్చయించింది. ఈ పథకాన్ని 1955 లో నిలిపివేయడం జరిగింది

వచ్చే సారవా పంటకాలంనుండి ఈ పథకాన్ని ప్రారంభించడానికి చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం అయింది. 8 రాష్ట్రాలలోనుఢిల్లీకేంద్రపరిపాలిత ప్రాంతాలలోను అధికోత్పత్తిని ప్రోత్సహించడానికి యీ ఉద్యమము ప్రారంభిస్తారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ స్థాయిలలో తమ స్వంతనిబంధనలను అనుసరించి పంటల పోటీలను నిర్వహిస్తున్నాయి. భారత ప్రభుత్వం యిప్పుడు యీపథకాన్ని క్రమబద్ధంచేసి తలంపులో పంటల పోటీలను (1) గ్రామం, బ్లాకు, జిల్లా, రాష్ట్ర స్థాయిలలోను, (2) దేశవ్యాప్తంగా పోటీలను జరపడానికి ప్రతిపాదనలను రూపొందించింది.

పంటల విషయంలో దేశవ్యాప్తంగా పోటీ జరుపబడుతుంది. అవంటలు ఇవి: వరి, జొన్న, గంటెలు, రాగులు, మొక్కజొన్న, గోధుమ, సెనగలు, రాబీజొన్న, బంగాళాదుంపలు. వీటితోడు గ్రామం, బ్లాకు, జిల్లా, రాష్ట్రాల పంటల పోటీ పథకంలో చార్లీ చేర్చబడింది.

ఏ గ్రామంలో 10 మంది రైతులు పోటీలో పాల్గొనడానికి ముందుకు వస్తే ఆ గ్రామంలో అల్లా ప్రాథమిక పోటీ నిర్వహిస్తారు.

గ్రామ పంచాయతీ లేదా సర్పంచ్ అధ్యక్షుని అధ్యక్షతన ఒక కమిటీ ఈ పోటీని నిర్వహిస్తుంది పోటీలో నెగ్గినవారికి పూర్వం 10 రూపాయలు విలువ చేసే బహుమతి యిచ్చేవారు. ఇప్పుడు 25రూపాయల విలువచేసే బహుమతి యిస్తారు.

గ్రామ లో జరిగిన పోటీలో నెగ్గిన మొదటి యిద్దర్ని బ్లాకు పోటీలో పాల్గొననిస్తారు. బ్లాకుస్థాయిలో జరిగేపోటీలో విజేతలకు 100రూపాయల బహుమతి ఒకటి 50 రూపాయల బహుమతి ఒకటి యిస్తారు.

బ్లాకు పోటీలో నెగ్గిన మొదటి యిద్దర్ని జిల్లా స్థాయిలో జరిగే పోటీలో పాల్గొననిస్తారు. జిల్లా స్థాయిలో జరిగేపోటీలో 300రూపాయల బహుమతి ఒకటి, 100 రూపాయల బహుమతి ఒకటి యిస్తారు.

జిల్లాలో జరిగిన పోటీలో నెగ్గిన మొదటి యిద్దరు మరు సంవత్సరం రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలో పాల్గొంటారు. ఈ పోటీలో 2,000 రూపాయల బహుమతి, 1,000రూపాయల బహుమతి, 500 రూపాయల బహుమతి, మొత్తం 3 బహుమతులు యిస్తారు. ప్రతి స్థాయిలోను విజేతలకుబహుమతులతోపాటు ప్రశంసాపత్రాలుకూడా యిస్తారు.

అఖిల భారత స్థాయిలో జరిగే పోటీలో కనీసం 3 రాష్ట్రాలు పాల్గొనాలి; కాని సెనగల పంట పోటీ విషయంలో రెండు రాష్ట్రాలు పాల్గొంటే చాలు.

ప్రతి రాష్ట్ర ప్రభుత్వము పంటల పోటీలో నెగ్గిన మొదటి ఆరుగురి పేర్లను కేంద్రానికి పంపిస్తుంది

అఖిల భారత బహుమతులు

దేశవ్యాప్తంగా జరిగే పోటీలో వరి పంట విషయంలోను 3 బహుమతులు యిస్తారు మొదటి బహుమతి 3,000 రూపాయలు, రెండవ బహుమతి 1,200 రూపాయలు, మూడవ బహుమతి 600రూపాయలు. "కృషి పండిత్" అనే పత్రికలో పోటీలో ప్రథమస్థానంపొందిన వ్యక్తికే యివ్వబడుతుంది.

—....

హిందీ మహా విద్యాలయము

హైదరాబాద్, సెప్టెంబరు 13

హైదరాబాదుహిందీప్రేమిమండలి పక్షాన రేపు 1-9-58 నుండి హిందీ మహా విద్యాలయము నడుపబడుచున్నది. ఈ విద్యాలయములో 1959 ఫిబ్రవరి మాసములో జరుగబోవు దక్షిణ భారత హిందీ ప్రచారసభవారి ప్రవేశిక, విశారద పరీక్షార్థ, విశారద ఉత్తమార్థ, రాష్ట్ర) భాషా ప్రవీణ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును. ఇతర గతులలో తెలుగు రేవారు తమ దరఖాస్తులను "కార్యదర్శి, హైదరాబాదు హిందీ ప్రేమిమండలి ద్వారా మారాష్ట్రీ, హిందీ విద్యాలయము, హనుమాన్ గంజ్, సుల్తాన్ బజారు, హైదరాబాదు"కు పంపవలెను. దరఖాస్తు ఫారములు, ఇతర వివరములు హిందీ ప్రేమిమండలి కార్యాలయము నుండి పొందవచ్చును.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర) భాషా పరీక్షలకుగూడ తరగతులు ఏర్పాటు చేయబడినవి హిందీ ప్రేమిమండలి సంయుక్త కార్యదర్శి శ్రీ వి. మ్మ పూడి వెంకటసుబ్రహ్మణ్యం తెలియజేయుచున్నారు.

అణుశక్తి సహాయంతో ప్రకృతికి కొత్త రూపం

(అణుశక్తి కిరణ ప్రసారాన్ని శాంతికాలపు అవసరాలకు వినియోగించడానికి, సోవియట్‌యూనియన్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన జీవశాస్త్ర భౌతిక పరిశోధనాలయం విస్తృతంగా పరిశోధన సాగిస్తోంది. ముఖ్యంగా జీవుల దేహాలలోనిజీవకణాల నిర్మాణంపైన, అణుకిరణ ప్రసారం ప్రభావం వివిధంగా ఉంటుందో పరిశీలించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రయోగాలద్వారా సేకరించిన వివరాలు అపారంగా ఉన్నందువల్ల, అణుకిరణ ప్రభావిత జీవజన్మ పరిశోధనాలయం ఒకటి ప్రత్యేకంగా స్థాపించవలసిన అవసరం కలిగింది. దీనికి విజ్ఞాన శాస్త్రపరిషత్తు కరెస్పాండింగ్ సభ్యులైన సోవియట్ శాస్త్రజ్ఞుడు నికొలాయ్ ద్యుబినిన్ అధిపత్యం వహించారు. ఆచార్య ద్యుబినిన్ టాస్ విలేఖరికి తెలిపిన విషయాలను ఈ క్రింద వివరిస్తున్నాం)

మొక్కలూ,జంతువులలో మేలైన జాతులను సృష్టించే కృషియావత్తూ, ఇటీవలిదాకా, రెండు ప్రధాన సాధనాలపై ఆధారపడి ఉంది- అవి (1) జాతుల ఎంపిక, (2)జాతిసాంకర్యం. ఈ పద్ధతులనుమాత్రమే ఇంతవరకూ అనుసరిస్తూ ఉన్నందువల్ల,జీవజాలంపైన ఈకృషి ప్రభావం పరిమితంగానే ఉంది. మానవుడు కోరిన తీరులోజీవజాతి పరిణామం అంతంత మాత్రంగానే ఉంది.

ఒక్కొక్కజాతి, ముందుతరాలకు అప్పగించే వారసత్వపు లక్షణాలు, దాని జీవకణంలోని కేంద్రంలో నిగూఢమై ఉన్నాయని, విజ్ఞానశాస్త్రం నిరూపించిన విషయం. అందువల్ల, ఆ కేంద్రాన్ని కృత్రిమ ప్రభావానికి లోబరచి, వాటినుంచిముందుముందు ఉద్భవించగల మొక్కలపరంపరలో వారసత్వంగా స్వీకరించేవి, ప్రయోజన కరమైనవి అయిన లక్షణాలను సృష్టించాలి. అవిధంగా కృత్రిమ ప్రభావం కలిగించడానికి సాధనాలు కనిపెట్టాలి. వారసత్వపు విధానంలో ఉన్ననిగూఢ తత్వాన్ని తెలుసుకోడానికి ఇది ఒకమార్గం.

అణుకిరణ ప్రభావం వల్ల

వారసత్వ లక్షణాలు మారతాయి మానవులకూ, అనేకరకాల ఇతర జీవరాసికీ, అత్యంత ప్రమాదకరమైన విద్యుత్కణప్రసారం, కొన్నికొన్ని పరిస్థితులలోజీవకణాలపై పడినప్పుడు ఎంతో ప్రయోజనకరంగా పరిణమిస్తాయని నిరూపింపబడింది.విద్యుత్కణ ప్రసారంవల్ల జీవకణాల నిర్మాణంలో లాభకరమైన మార్పులూ వస్తాయి, ఇందులో ముఖ్యవిషయం ఏమిటంటే, ఈమార్పులు ముందుతరాలకు వారసత్వంగా సంక్రమిస్తాయ

దగ్గు, జలుబు జ్వరముకలదా!

ఋతువు మారుటవల్ల ఈ వ్యాధులు ఉధృతముగా వ్యాపించునను భయము కలదు వీటినుండి కాపాడు కొనుటకు ప్రతిరోజు నిత్యగా ఉపయోగించండి లేని యెడల కొద్దివ్యాధియే అపాయముకలుగజేయును

యువానిమందు "జిందా తిలిస్మాత్"

యీ వ్యాధులను త్వరలో నివారించి మీ ఆరోగ్యమును అభివృద్ధిచేయుటలో అసమానమైన ఔషధము.



"జిందాతిలిస్మాత్" భాగినుక్కలతోనే అన్ని వ్యాధులను నివారించును.

ZINDA TILISMATH

HYDERABAD DECCAN

16-9-58 మంగళవారము సా॥ 3-30 గం॥ నుండి మహోజ్వలమైన విడుదల.

"వినాయక చవితి" పుణ్యదినమున థియేటరులే దేవాలయములగును.

భారతదేశములోని 300 పుణ్యతీర్థముల (గేవాకలర్‌లో) చూచితరించండి.

మిమ్ముల ఆనందింపజేయు అద్భుత చిత్రము; తప్పక చూడండి.

అదర్శలోక్ సమర్పించు

"తీర్థయాత్ర"

(సతీ పూర్ణమాసి పవిత్ర గాథ)

తా॥ మహిపాల్, జైమాల, హీరాలాల్.

నిర్మాత, దర్శకుడు: సంగీతం.

ఆదర్శ్. సురేష్ తల్వార్.

పవిత్రులజేయు ప్రదేశములు:

ప్యాలెస్ & కమల్

హైద్రాబాద్. హైద్రాబాద్.

ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

9 వ సంయుక్త వారము.

ప్రకాష్ పిక్చర్స్

* ఆడపెత్తనం *

తా: అంజలి, నాగేశ్వరరావు, రేలంగి.

రీగల్ - హైద్రాబాద్.

నేడు 2 ఆటలు:- 6-00, 9-30 గంటలకు.

మరియు అశోక్ - నిజామాబాద్

20 వ మహత్తర వారము.

జలరుహా వారి * రాజనందిని *

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, రేలంగి, గుమ్మడి.

డైరెక్షన్ :- వేదాంతం రాఘవయ్య.

నేటి నుండి:

అమర్ టాకీస్ - చిల్కలగూడ

ఆటలు:- 6-30, 9-30 గం॥

(CIMA) నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

మద్యనిషేధము-మన కర్తవ్యము

శ్రీ సాధు సుబ్రహ్మణ్యం

నేను లోగడ 1958 ఏప్రియల్ 6వ తేదీన "మద్య నిషేధ దీక్ష" కరపత్రమును ప్రకటించి యున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకుకూడ పంపియున్నాను. ఆ దీక్ష ప్రకారం మార్చి 12 వ తేదీన గాంధి ఆశ్రమమునుండి బయలుదేరి గుడివాడ, కైకలూరు తాలూకాలలో సుమారు 72 గ్రామములు తిరిగి ప్రచారము చేసి, అధికారుల సహాయముతో, ప్రజల సహకారముతో, గాంధి దండు నిరంతర కృషి వల్ల నీరా- బెల్లము పేరుతో జరుగుచున్న అవినీతిని, లంచగొండితనమును పరోక్షముగా బలపరచుటకే నిశ్చయించుకున్నచో ఇంతకంటె ఆత్మవంచకత్వము, లోకవంచకత్వము, మరేమున్నవి? కల్లు సత్యాగ్రహమెంత హర్షింపతగినదో, ఈ ప్రచ్ఛన్న శాసనోల్లంఘన విధానముకూడ అంతే దోషభూయిష్ఠమైనదని నవినయముగా విన్నవించుచున్నాను. కావలసినది బుద్ధికుశలతతో పాటు హృదయముండాలి (దయార్ద్ర హృదయుమే భగవన్నివాసముగదా?

అగ్రహారములన్నీ, జాగీరులన్నీ, జమీలన్నీ, సంస్థానాలన్నీ నశించాలని చట్టములేల చేయబడినవో, ఇప్పుడు భూసంస్కరణల చట్టము నందుకు చేయుచున్నారో, అందు కొరకే, ఆకోట్లకొలది మూక, దీన జనోద్ధరణకే మద్యనిషేధ చట్టమును ముందుగా ప్రవేశపెట్టియున్న సంగతి శ్రీ కళావారెరుంగనది కాదు. అన్ని ఎత్తుగడలు, అన్ని దిక్కుసమస్యలు - చిటుక్కున - యుక్తియుక్తముగ - చాకచక్యముతో పరిష్కరింపగల ధీరోదాత్తుడు గనుక నే తన అధికారములోనున్న మద్యనిషేధ చట్టాన్ని సంపూర్తిగా ఆచరణలో పెట్టుటకై కావలసిన స్తోమతు నిచ్చే మార్గము చూపుమని, సహకరించుమని, ప్రోత్సాహమిమ్మని వేడుకొనుచు నా హృదయావేదనను వెల్లడించుకొనుచున్నాను. త్రికరణశుద్ధిగా ప్రాణమర్పణ మెండ్డియైనను, ఈ మద్యనిషేధ కార్యక్రమమును జయప్రదం గావించాలని నావినమ్ర నివేదన. అలక్ష్యముచేయక చిన్నచూపుచూడక, అల్పవిషయముగా భావించక, అడుగుజాడకి, ఆత్మశక్తికియున్న భారతమ్యముగుర్తించి అమరజ్యోతి శ్రీరాముని ఆత్మశక్తి నమరవకుందురుగాకయని ప్రార్థన!

ఇటీవల శ్రీ గోపాలరెడ్డిగారితో హైద్రాబాదు వాణిజ్యమండలివారు ఏమి సెలవిచ్చియున్నారో చూడండి. మద్యనిషేధ చటము విఫలమైనది గనుక వెంటనే రద్దుచేసి ఆ రాబడి నంతా వారికిస్తే భారీపరిశ్రమలను నెలకొల్పి దీనజనోద్ధరణకు పూనుకుంటామని స్వాగతమిచ్చియున్నారు గదా! ఎంత విశాల హృదయమో, ఎంతదూరదృష్టియో చూడండి! ఆకలిగొనియున్న గద్ద ఆకాశమందెగురుచు కోడిపిల్లెక్కడ దొరుకునా? యెప్పుడు తన్నుకొని పోదునాయనే దృష్టి తప్ప విశాల హృదయమెక్కడున్నదో చూడండి. అమెరికాలో కోటీశ్వరులంతా మద్యనిషేధమును భగ్నముచేయుటకు పూనుకున్న సంగతి జ్ఞాపకముంచుకోండి. ఇక్కడ కూడ దొంగసారా కల్లువ్యాపారమునకు తోడుపడుచున్నదీ పెట్టుబడిదారులేయని మనము గ్రహించి జాగ్రత్తపడాలి. దీనులరక్తాన్ని పీల్చుకొని తాగే మదిరాసురుడనే ఖరాసురుడు సంహారమైతేనే పీడితజనానికి భుక్తి, ముక్తి, శాంతిసుమా?

ఆంధ్రప్రదేశ ప్రభుత్వము ప్రతి శాసన సభ్యునకు ఒక్కొక్క నీరా బెల్లపు కేంద్రమునిచ్చి లైసెన్సులిచ్చుటకు నిర్ణయించుకున్నట్లు తెలియుచున్నది. అదే నిజమైతే దీని రహస్యమేమి? నీరా బెల్లము తయారు చేయింది, గీతగాండ్రకు పనికల్పించి వారి కృపకు పాత్రులైతే చాలా సంతోషము! వారు నిజముగా ప్రజాప్రతినిధులే! పేరు సార్థకమేయగును. అట్లుగాకుండా 62 వ సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని నీరా బెల్లము పేరుతో కల్లు వ్యాపారము సాగించి ఓట్లు నరపాదించుకోవాలనే దురుద్దేశ్యే, స్వార్థ దృష్టేఉంటే అంతకంటే మహాపాతకమేముండును? ఆత్మహత్య గావించుకున్నట్లే సుమా? కాను నైతిక భ్రష్టుడగుటయేగాక, పవిత్రమైన కాంగ్రెసు మహాసంస్థకే గొడ్డలిపెట్టు కాదా! కాంగ్రెసుకున్న నైతిక బలము ఈ రీతిగా నశించితే దేశానికే ముప్పు!. కాంగ్రెసుకున్న బలము అంతా నిర్మాణయుత కార్యక్రమాలవలనే కలదని నమ్మకమున్నచో, మద్య నిషేధమువంటి కార్యము సఫలమగుటకై దీక్ష వహించి పనిచేయుట ప్రతి ప్రజాప్రతినిధియొక్క పరమ ధర్మము. కాన, ఎనుగదిగువ శాసన సభాసభ్యులందరు తమ కర్తవ్యమును గుర్తించి వర్తింతురుగాక!.

ఇక పవిత్రమైన సహకారోద్యమము మద్యపాన విక్రయ సంఘములకు ప్రోత్సహించుటకు పూనుకున్నచో, ఏమనాలి? బీద రైతులకు, కష్టజీవులకు, పారిశ్రామికులకు ఉపకరించుటకై, పరస్పర సహకారము పెంపొందించుటకై ఆర్థిక సహాయము చేయుటకై. ఉపకరించుటకు బదులుగా అవినీతికి దారి చూపించినచో దేశానికెంత అనర్థకరమో విచారించండి. సహకారసంఘములద్వారా నష్టి వ్యవసాయము కొనసాగింపనున్న ఈ సమయములో కల్లు సహకార సంఘములు, నీరా, బెల్లము సొసైటీల పేరుతో మద్యపానమునకు సహకరిస్తే, స్వర్గమునకు ఖదులు నరకపాప్తికి దారి చూపినట్లే యగును కాదా? జీవిత జనాకీనసహకారోద్యమము కల్పవృక్షమై సార్థకమగును గాక!

మద్య నిషేధము సఫలము కావాలంటే, సొట్టువారిని తొలగించి పోలీసువారి పరము చేసిన చాలదు. ప్రకాశము ప్రభుత్వము తీర్మానించినట్లు నీరా ప్రణాళిక సఫలమగుటకు, దొంగ సారా పోవుటకు సంపూర్ణ మద్య నిషేధము జయప్రదమగుటకు పంచాయతీ రాజ్యపరము చేయుటే యుక్తమని మా మనవి. పంచాయతీ రాజ్యము గ్రామ స్వరాజ్యముగా, రామరాజ్యముగా రూపొందించుటకే అధికార వికేంద్రీకరణకొరకై గ్రామ పంచాయతీ సమితులను నెలకొల్పి, గ్రామోద్ధరణ సీమములన్నీ నిర్వహించే బాధ్యతను గ్రామస్థులపరము చేయుటకు ఆంధ్రప్రదేశ ప్రభుత్వము పూనుకున్నట్లు శ్రీ వి. బి. రాజాగారు రేడియో సమంగము చేసియున్నారు- ధన్యవాదములు మద్య నిషేధ కూడ జయప్రదము చేయుటకై బాధ్యత కూడ గ్రామ పంచాయతీ పెద్దలపై పెట్టుటే యుక్తమని ఆంగీకరించియున్నందులకు చాల సంతోషము. వెంటనే దానిని అమలులో పెట్టిరిచినచో ప్లానింగ్ వారు మహోపకారము చేసినవారగుదురు. దొంగతనాలు, అవినీతి, హత్యలు, కక్షలు, పెచ్చుపెరగకుండా నోరురితనము, అజ్ఞానము, దారిద్ర్యము, అనారోగ్యము, తొలగి గ్రామ పరిశ్రమలు వర్ధిల్లి, గ్రామసీమలు సుఖశాంతులతో తులతూగుటకు మద్యనిషేధ చట్టమును అన్ని బ్లాకుల లోను ముందుగా ఆచరణలో పెట్టించుటకు పూనుకున్నచో, శ్రీ ప్లానింగ్ మంత్రిగారు గొప్ప మహోపకారము చేసినవారగుదురు. ప్రచారక వ్యాను ద్వారా మాకు ప్రచారము చేయుటకవకాశము కలిగించితే మేమున్నవిధాల తోడ్పడగలమని విన్నవించుచున్నాను.

ఇక మాతృసంస్థ కాంగ్రెసుయొక్క ధర్మమేమి? కాంగ్రెసుయొక్క ధ్యేయము స్వరాజ్యసంపాదనకాదు ఇప్పుడంతకంటె ముఖ్యమైనదినిర్మాణము తిండికి, గుడ్డకు, స్వయంపోషణమే స్వావలంబనమై యున్నపుడే స్వరాజ్యము సురాజ్యమగును. అందుకనే మహాత్మాజీ అస్పృశ్యతా నివారణ, మద్యపాన నిషేధము, ఖాదీ మొదలగు నిర్మాణకార్యక్రమము యొక్క ఉపాంగములను జోడించి నైతిక బలముతో కాంగ్రెసును అజేయమైన జనశక్తిస్వరూపముగా నిరూపించి యున్నారు. కాంగ్రెసుకు నేడు పార్లమెంటు విధానమే కాదు ప్రధానమైనది, నిర్మాణ విధానము కూడ ప్రధానమైనదే. నాడు శాసనోల్లంఘనమువల్ల, సత్యాగ్రహముల్ల స్వరాజ్యము సంపాదించుకున్నట్లే నేడుఅనుశాసనమువల్ల- నిర్మాణ కార్యక్రమ దీక్షవల్ల వచ్చిన స్వరాజ్యమును గ్రామరాజ్యముగా; రామరాజ్యముగా చేయుటకై కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు నిర్మాణకార్యకర్తలు అందరు ఏకమై పూనుకుంటేనే అది సాధ్యమగును. అధికారుందున్నవారు అనుకూలమైన చట్టములుచేస్తే చేసిన చట్టమును వెంటనే ఆదరణలో పెట్టుటకై కాంగ్రెసువారు - ప్రజలు పూనుకుంటే, మద్యనిషేధ చట్టమువంటిది ఎందుకు నిర్వీర్యమైపోతుంది? కాంగ్రెసు కార్యకర్తలు, నిర్మాణకార్యకర్తలు కలకిమెలసి కార్యక్రమము కొనసాగించినవాడే కాంగ్రెసు బలపడును. దేశముయొక్క ప్రతిష్ఠ పెరుగును. నేడు దేశములో అవినీతి, లంచగొండితనము పెచ్చుపెరిగి పోవుచున్నమాట సత్యము. వాటిని తొలగించాలంటే ముందు మద్యనిషేధమును పూర్తిగా అమలుపరచుటకు అందరికై కృషి చేయవలయును. అప్పుడే అవినీతి, లంచగొండితనము నశించునని నా విశ్వాసము. అన్ని పాపాలకు తల్లిఇదేగదా? కాబట్టియే మీకు నా హృదయావేదనను తరితిగా వ్యక్తము చేయుచున్నాను. మన్నించండి అహంకారముతోగాని, ఆడంబరము కొరకుగాని, ఏ పనిలేకగాని, ఏ ఆశతోగాని నేనీ పనికి పూనుకోలేదు. సత్యాగ్రహముయొక్క ధర్మమునుసరించి నవినయంగా నాకర్తవ్యమును మీకు నిరూపించుచున్నాను. ఆంధ్రప్రదేశంలో భూసంస్కరణలు ప్రవేశపెట్టి ప్రఖ్యాతిగడింపనున్నట్లుగాన సంపూర్ణ మద్యనిషేధమును జయప్రదమగావించి భారతదేశానికే ఆదర్శపాత్ర మేలకొనుడు? శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వము నామోదించి తగుశ్రద్ధవహించి తోడ్పడుదురని నివిశ్వసించుచున్నాను. శాసన సభ్యులందరు హృదయపూర్వకముగా కృషి సలుపుదురుగాక!

గీతగాండ్రు వృత్తి పోవునని భయపడవలసిన పనిలేదు. నీరా-బెల్లము పరిశ్రమవారికొరకే ఏర్పడినది. బెల్లము వండుటకు చిచ్చులేదని చింతింపనక్కరలేదు. ప్రభుత్వము సహాయపడును. పరికరములన్నీ యిచ్చును. ఆర్థిక సహాయము చేయును. లంచాలివ్వవలసిన పనిలేదు. దొంగకేసులివ్వవలసిన పనిలేదు. పోలీసులకు భయపడనక్కరలేదు. నిర్భయముగా నీరా విక్రయించుకోవచ్చును. బెల్లము వండారాచేయవచ్చును. సహకార సంఘములద్వారా చేనేత సంఘము వారి పలెనహాయము పొందవచ్చును. చదువుకున్న విద్యార్థులకు తగు శిక్షణ నిచ్చుటకు ప్రభుత్వము సిద్ధముగానున్నది. భూమి లేనివారికి భూము లిచ్చుటకు జీ ఓ చేసియున్నది. తాటి పీచుతో, ఆకులతో ఎన్నెన్నో పరిశ్రమలు నేర్పుచున్నారు. తాటిచెట్టు కామధేనువు. జాతీయ సంపద. కల్లు గీసి, దొంగసారా చేసి నమ్మకద్రోహము చేయరాదని- నా మనవి.

ఇది గాంధిజయంతి రోజులు 90వ జయంతి. ఆతండికి ప్రియమైనది ఈ మద్యనిషేధము కాన ఆంధ్రప్రదేశములో అన్నిజిల్లాలలో అక్టోబరు 2వ తేదీని మద్యనిషేధదినముగా పరిగణించి ఉత్సాహముగల యువకులు, విద్యార్థులు, నిర్మాణ కార్యకర్తలు. గ్రామసేవకులు. కాంగ్రెసు మండల సంఘములు మద్యనిషేధ దీక్షపూని రాబోవుజనవరినుండి నీరా బెల్లము పేరుతో ప్రచ్ఛన్న రూపములో కల్లువ్యాపారము జరిగితే దానిని ప్రతిఘటించుటకు సంసిద్ధులు కావాలని నా ప్రార్థన. ప్రేరుమార్గాన, శాంతిమార్గాన, ప్రచారము వల్ల, సత్యాగ్రహ విధానము ననుసరించి ఈ ప్రధాన కార్యమును సాధించుటకు ప్రతిజిల్లాలోను గాంధిదండు నిర్మాణము కావాలి. కాన యువకులు, విద్యార్థులు ఈ మద్యనిషేధ కార్యక్రమములో పాలుగొని జయప్రదము చేయుదురుగాక! ఇది నాప్రార్థన.

బెంగుళూరు నగర వీధుల ద్వారా రాష్ట్రపతి స్వాతంత్ర్య దినోత్సవ ఊరేగింపు జరిగింది, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, హిజ్ హైనెస్ మైసూర్ గవర్నర్, మైసూర్ ముఖ్యమంత్రి బి. డి. జత్తి ఊరేగునూ అమెరికా సమాచార గ్రంథాలయం ముందు అలంకరింపబడిన స్వాగతద్వారంవద్దకు వచ్చినప్పుడు తీసిన ఫొటోఇది

హుస్నాబాద్‌లో పోస్టు అసౌకర్యము

హుస్నాబాదు, సెప్టెం 18

హుస్నాబాదు [తా॥ కరీంనగరం] గ్రామములో ఒక బ్రాంచి పోస్టాఫీసు కలదు. ఈ తపాలా కార్యాలయం నుండి ఇక్కడి ఆఫీసర్లకు మరియు ప్రజలకు సరిపోయే టికట్లు, కార్డులు, లిఫాఫాలు, ఇతరములు సక్రమముగా దొరకక ఇబ్బంది పడుచుంటారు.

ఇచ్చట గ్రామపంచాయత్ బోర్డు, పోలీస్ స్టేషన్, మిడిల్ కమ్ హైస్కూల్ దవాఖానా, పశువైద్యశాల, గోదాం. అబ్కారి, రెవెన్యూ అధికారులు వరపతి చేసేత కాంగ్రెస్ మొదలగు సంఘాలున్నవి ఈ గ్రామజనాభా 5,000 ఉంటుంది.

ఇదియుగాక జనగామ, అంతకపేట, అక్కన్నపేట, రాంవరము, కటుకూరు, మల్లంపల్లి, మీర్జాపూర్ తపాలా యిచ్చటినుండియే పంచబడుచుంటవి. యీ గ్రామాల తపాలలు యిచ్చటికే రాగలవు.

మరియు పోతవరము, కూచనపల్లి, పొట్లపల్లి, నాగారము, మాందాపురం, ఉల్లంపల్లి కొండాపురము మొదలగు చోట్లకు కార్డుల్లుమనియార్డర్లు యిచ్చటి పోస్టాఫీసునుండి యేపంచబడుచుంటవి.

యీ తపాలాఫీసులో సేవింగ్ బ్యాంక్ నిలువ చేసుకునేందుకు అవకాశములేదు ఇచ్చట సబాఫీసు ఏర్పడినచో నవాబుపేట, చిగురుమామిడి, యిందుర్తి, రేకొండ మొదలగు గ్రామాల పోస్టుకూడా యిక్కడికే వచ్చే అవకాశముంటుంది. ప్రజలకు సౌకర్యము కలుగగలదు.

అమెరికాలో రాయబారిగా శ్రీ ఎం.సి.చాగ్లా నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13

ప్రస్తుతం బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గానున్నచేస్తున్న శ్రీమహ్మదలీ [illegible] అమెరికాలో భారత [illegible] మింపబడ్డారు

ఆయన తన యీపదవిని అక్టోబరు నెలలో స్వీకరిస్తారు.

నవీన రకముల అందమైన చీరలు

ఫైషన్స్

పార్కులేన్ (ఫోన్: 6258) సికింద్రాబాద్

FASHIONS PARK LANE SEC'BAD PHONE: 6258

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండర్ నోటీసు (గడువు పొడిగింపు)

పనిపేరు:- కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా కొత్త- జూపూడిగ్రామంలో కొత్తగా చెరువు నిర్మాణం.

పైన పేర్కొన్నపనికి టెండర్లు స్వీకరించుగడువు 19-9-58 నుండి 30-9-58 వరకు పొడిగించడమైనది కంట్రాక్టు ఫారం ఎల్. ఎస్ నంబరు 2 కు మార్చబడింది దరఖాస్తుల స్వీకరణగడువు కూడా 26-9-1958 వరకు పొడిగించబడింది. ఇతర వివరాలు లోగడ ప్రకటించినట్టివే.

సూపరింటెండింగ్ ఇంజనీరు,

విజయవాడ సర్కిల్.

8 వ విజయవంతమైన వారం

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, గిరిజ.

రాజసులోచన.

నేడు 2 ఆటలు :- 6-00, మరియు 9-30 గం॥

సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.

మార్కండేయ వరంగల్. రమేష్ నిజామాబాద్.

(CIMA) రాజశ్రీ పిక్చర్స్

నేటి రాత్రి నేటి రాత్రి

ఎ. వి. యమ్. వారి * భూకైలాస్ *

తా॥ నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, జమున, సరోజ, హెలెన్, కమలాలక్ష్మణ్, గోపికిషన్.

ప్రభాత్ హైద్రాబాద్.

ప్రతిరోజు 2 ఆటలు :- 6-0; 9-30 గం॥

(Bahar)

నేటి రాత్రి నేటి రాత్రి

ఎ. వి. ఎమ్. వారి * భాభి *

అలంకార్ సికింద్రాబాదు.

(Bahar)

టెండరు నోటీసు

కాకినాడలో యీ దిగువ నుదాహరించిన పనులకు వేరువేరుగా సీలు వేసిన టెండర్లు 10-10-58 సాయంత్రం 4 గం. వరకూ శ్రీ గోదావరి డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీయరు వారిచే ధవళేశ్వరంలో వారి ఆఫీసులో తీసివేయబడును. డిపాజిట్టు, టెండరు ఫారముల ఖరీదు వగైరా వివరములు పనులకు ఎదురుగా యివ్వబడినవి. టెండరు ఫారము సొమ్ము ఏ పద్ధతులలోను వాపసు కాబడదు.

నెం.	పని యొక్క పేరు	సరావత్తు సొమ్ము	టెండరు ఫారము	టెండరు ఫారము లు ఏ తారీఖు అమ్మకం నుంచి అమ్మ పన్నుతో బడేది సహా	కంట్రాక్టు ఫారము
	కాకినాడలో పోలీసులకు గృహములు కట్టుటకు	రూ.	రూ.		
1.	ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు యిద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లకు గృహములు కట్టుటకు	1160	5 10	1-10-58	కె 2
2.	ముప్పది ముగ్గురు హెడ్ పోలీసు కానిస్టేబుల్సుకు నాలుగు బ్లాకులలో యిండ్లు కట్టుటకు	6520	10-20	1-10-58	కె 2
3.	కాకినాడలో పదునెన్మిది మంది పోలీసు కానిస్టేబుల్సుకు రెండు బ్లాకులలో యిండ్లు కట్టుటకు	2820	5-10	1-10-58	కె 2

సం. కె. వి. శ్రీనివాసరావు

సూపరింటెండింగు ఇంజనీరు, ధవళేశ్వరం సర్కిల్.

ధవళేశ్వరం 6-9-58

టెండరు నోటీసు

న్యూ షుగర్ ఫ్యాక్టరీ నగర్ ఫ్యాక్టరీవద్ద టెండరు నిబంధనలలో వివరింపబడిన ప్రకారము లెక్కర సంచులు నింపుట, కుట్టుట మున్నగు పనుల నిర్వహించుటకుగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పూర్తి సమాచారము మరియు టెండరు నిబంధనలు సెట్టుకు రు 1/- మణియార్డరు, పోస్టల్ ఆర్డర్ లేక నగదు చెల్లించేయెడల దిగువవారి నుండి పొందవచ్చును సీల్డు టెండర్లు మా నిబంధనలు షరతుల ప్రకారము కోరబడిన డిపాజిట్ రు. 1000/— లతో 25-9-1958 సా॥ 3-0 గం॥ లోపు అందునట్లు పంపవలెను.

పర్చేజి డిపార్టుమెంట్.

నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

ఆబిడ్‌రోడ్ హైద్రాబాద్- (దక్కన్).

నైలాన్స్‌లో అద్భుతమైన తగ్గింపు

వాన, గాలి, చలిగా ఉన్నప్పటికి మా అమ్మకమునకు తప్పక దయచేయండి శీతోష్ణస్థితి ఎలాఉన్నప్పటికి మీరు మా పారగన్ నైలాన్, ట్రాపికల్ షర్టింగులు, ప్లాక్, & పిగ్‌మెంట్ ప్రింట్స్ చీరెలు మరియు దుస్తులకు మహత్తరావకాశమిచ్చుచున్నాము.

1958 సెప్టెంబరు 15 నుండి 25 తేదీవరకు

మా తగ్గింపు అమ్మకము జ్ఞాపకముంచుకొని, పూర్తి లాభముపొందండి.

పారగన్ గర్వింప తగినది

PTM

మెసర్స్:- బూల్‌చంద్ & కంపెని

"సిల్క్ ప్యాలెస్"

ఆబిడ్‌రోడ్, హైద్రాబాద్.

వర్తకులు దేశద్రోహులనడం భావ్యం కాదు

వారు వసూలుచేసిన పన్నును ఎగవేయడంలేదని శ్రీ యేలేటి నారాయణ మూర్తి వివరణ

హైద్రాబాద్, సెప్టెంబరు 14

ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్సు అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ వై. నారాయణ మూర్తిగారిలా వ్రాస్తున్నారు:- "పన్నులు ఎగకొట్టడము దేశద్రోహం అంటూ హోం మంత్రిగారు ధాన్యం వర్తకుల మహా సభలో హెచ్చరిక చేశారు. అలాంటి హెచ్చరికనే లోగడ ముఖ్యమంత్రి గారు కూడా చేయడం సంతోషించతగినవిషయం, కాని నిజానిజాలు పరిపూర్తిగా తెలుసుకోకుండా కాకులెక్కల నాధారం చేసుకొని కట్టిన పన్నులకు వ్యతిరేకంగా జరుగుతుండే ఆందోళన కూడా పనూలు చేసిన పన్నులు ఎగగొట్టేఉద్యమంగా చిత్రించడమాత్రం సబబు కాదని మనవి చేస్తున్నాను. అధికారంలో ఉండడం వల్ల వారేమాట చెప్పినా చెల్లుబడి కావడానికి ఎక్కువ పావళాళమున్నది. కాబట్టి పూర్తియైన పరిశీలన జరుపకుండా పెద్ద మాటలు ఉపయోగించడంధర్మంకాదు. వసూలు చేసిన పన్నులు ఎగకొట్టటం ఎంత అధర్మమో, తప్పు చెయ్యనివారిని నిందితులుగా ప్రదర్శించడం కూడా అంతే అధర్మమని మనవి చేస్తున్నాను.

శ్రీ రంగారెడ్డిగారు తమ వుపన్యాసములో ధాన్యం టోకు వ్యాపారం చేస్తున్నవారినిగురించి, అలాంటిప్రస్తావన చేశారంటేవారికి పూర్తి వివరాలు తెలియవేమోనని భావించవలసి వస్తుంది. లెక్కల ప్రకారం మిల్లుయజమానులు చెల్లించవలసిన కొనుగోలు పన్ను చెల్లించియే వున్నారు. పితుకుతున్న కొద్దీ చేపుతుంది కదా అనే భావంతో ఇవ్వనక్కరలేని పన్నులు విధించి హింస పెట్టుచున్నప్పుడే మా మిల్లు వ్యాపారస్తులు ఆందోళన చేయవలసి వస్తోందని, మనవి చేస్తున్నాం. మేము చేస్తున్న వ్యాపారం. దేశానికి చాలా అవసరమైనదే అయినప్పటికీ జీవనంకోసం న్యాయమైన లాభాలను ఆశించివ్యాపారంచేస్తున్నాము. వారికి కావలసిన లెక్కలన్నీ బహిరంగంగానే వుంటున్నవి ఆ లెక్కలు నమ్మక ఉద్యోగస్తులు, లేబరు ఆర్టుకొరకువేసిన మస్తరు మాత్రమే ఆధారంగా పన్నుకడతామనీ, నీ లెక్కలు నమ్మమనీ, వారివారి ఇష్టమొచ్చినట్లుపన్ను విధిస్తే మేము ఎంత బలహీనులమైనప్పటికి ఎదుర్కోక తప్పదు మా లో కూడా ఇతర వృత్తులవారివలెనే, అధర్మ వర్తనులు వుండవచ్చును. ప్రభుత్వోద్యోగులలో పైనుండి క్రిందివరకుధర్మ వర్తనులే వున్నారని ఎవరుచెప్పగలరు? అధికారులుగా వున్నా, వర్తకులుగా వున్నా, మరో వృత్తిలోవున్నా అంతా ఒకేజాతి ఒకే సంస్కృతి గలవారము, బొమ్మలూబొరుసులూ అందరిలోనూ వున్నాయి. అలాంటప్పుడు వర్తకులు మాత్రమే అవినీతిపరులని, పాలకులంతా పవిత్రులనే భావంతో వారు విధించే పన్నులు అక్రమమైనా వాటి నెదిరిస్తున్న వర్తకులను, దేశద్రోహులనడం భావ్యం కాదు.

అసలు విషయానికొస్తే, ఈ ప్రభుత్వోద్యోగులతో సంబంధములేని, అడిషియల్ అథారిటీ మా వాదనను విని ప్రభుత్వము విధించే పన్నులవిధానాన్ని, పరిశీలించి తీర్పునిస్తే మేము బద్ధులమే అంతేకాని, ప్రబిషు కాలములో పోలీసు రాజ్యానికి అలవాటుపడిన ఉద్యోగస్తులు అపలంబించే విధానాలకు మన ప్రజాపాలకులు లోబడితమకు విధించే పన్నులు అక్రమమని చెప్పినవారంతా దేశద్రోహులని చెప్పడంసవినయంగా చెప్పాలంటేభావ్యము కాదని మనవిచేస్తున్నాను. నేడు ప్రజాపరిపాలకులకన్న, ఈ వ్యాపారంలో వున్న కొందరి దేశభక్తి, కాంగ్రెసు సేవ తక్కువ కాదని మనవి చేస్తున్నాను తప్పెక్కడో తెలుసుకోకుండా వర్తకులంతా దొంగలెక్కలువేస్తున్నారనడం, ముఖ్యంగా అధికారములో వున్నవారికి తగనిపని అని విన్నవించుకుంటున్నాను. ఈ ప్రకారమైతే అన్ని ప్రభుత్వకార్యాలయాల్లోను, వ్యాపార సంస్థలలోనూ, కార్మిక సంస్థలలోను దొంగలున్నారు జాగ్రత్త, అనేలోర్డులు కుట్టించుకు జీవించాలి. ఈలాటి అనుమానాస్పదమైన పరిస్థితి నుండి తప్పుకుని, పరిపాలకులు ఉదారంగా, ప్రవర్తిస్తే, ప్రభుత్వానికి రావలసిన పన్ను ఒక్క దమ్మిడీ పోకుండా అవసరమయ్యే విధానానికి సహకరించడానికి మేము ఎల్లప్పుడు సిద్ధమేనని మనవి చేస్తున్నాను".

బలవర్ధకమైన ఆహార పదార్థం

డా॥ దేశ్‌ముఖ్ వివరణ

హైద్రాబాదు, సెప్టెంబర్ 14

'మల్టిపర్పస్' ఆహారాన్ని ప్రచారానికి తీసుకొని వచ్చే నిమిత్తం తన అధ్యక్షతలో ఏర్పడిన మిల్క్‌ఫర్ మిలియన్స్ అసోసియేషన్‌కు భారత ప్రభుత్వం రు. 1 లక్షను మంజూరు చేసిందని కేంద్ర సహకారమంత్రి డాక్టరు పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నిన్న పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

(ఈ పత్రికాగోష్ఠి వివరాలు చాలవరకూ నిన్నటి పత్రికలోనే యిచ్చాం మిగిలిన వివరాలు యిక్కడ యిస్తున్నాం.)

రోజుకు 5 టన్నుల ఈ ఆహారాన్ని తయారుచేసే ఫ్యాక్టరీని నెలకొల్పడానికి "యూనిఫ్" సంస్థ పెట్టుబడి పెట్టవచ్చునని అయితే ఆ ఫ్యాక్టరీ ఖర్చు ఎంత అయిందో అంత ఖరీదైన ఈ ఆహారాన్ని బీదలకు ఉచితంగా పంచిపెట్టాలనే పరతు ఉన్నదనీ ఆయనన్నారు.

అమెరికా 'మల్టిపర్పస్' ఆహార సంఘానికి చెందిన కుమారి రాస్ 1955లో ఇండియా పర్యటన సందర్భంలో 'మిల్క్‌ఫర్ మిలియన్స్' సంఘం ఏర్పడినదని మంత్రి వివరించారు మన దేశంలోని బీదప్రజలకు ఉచితంగా పంచిపెట్టే నిమిత్తం,సుమారు 60పౌన్లు 'మల్టిపర్పస్' ఆహారాన్ని ఆమె అమెరికానుండి తెచ్చినదని ఆయనన్నారు.

భారతదేశంలో ఆ 'మల్టిపర్పస్' ఆహారాన్ని వేరుసెనగతో తయారుచేసే కొత్త పద్ధతి రూపొందించబడిందని ఆయనన్నారు.

ఈ కొత్త ఆహారం చాలబలవర్ధకమైనదని చెబుతూ దీనితో పోషించబడిన వారికి పోషణ తక్కువకావడం వలన సంభవించే రోగాలుపోయి ఆరోగ్యం ఏర్పడినదని డా॥ దేశ్‌ముఖ్ అన్నారు.

మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ పరిశోధనా సంస్థ యిప్పుడు ఈఆహారాన్ని తయారుచేసి ఆసుపత్రులు, ధర్మసంస్థలు, మునిసిపల్ కార్పొరేషన్లకు సరఫరా చేస్తున్నది.

పాఠశాల పిల్లలకు సరఫరా చేయడానికి మునిసిపల్ కార్పొరేషన్లు పూనుకోవాలనీ, ఆసుపత్రులలో రోగులకు దీనిని వాడాలనీ ఆయనన్నారు.

అంబర్ చర్ఖాల పంపిణీ

హైద్రాబాద్, సెప్టెం 18

సెప్టెంబర్ 6వ తేదీన అంబర్ చర్ఖాలు పంపిణీచేయుటకై శ్రీమతికొండా లక్ష్మణ్ బాపూజీతో సహా శ్రీమతి నీలం సంజీవరెడ్డిగారు నారాయణపురము వెళ్లిన సందర్భంలో అక్కడి గ్రామస్థులు బ్రిహ్మాండమయిన స్వాగతం యిచ్చారు ఆ ప్రాంత శాసనసభ్యుడు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ, శ్రీ జి అనంతరెడ్డి, శ్రీ వి. రామశంకర్, ఖాదీసమితికి చెందిన శ్రీ పంశాంకర్ ప్రభృతులు ఆమెకు స్వాగతం యిచ్చారు.

నారాయణపురంలో అంబర్ చర్ఖా శిక్షణ పూర్తి అయిన తర్వాత శిక్షితులకు అంబర్ చర్ఖాలు పంచుటకై యీ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. స్థానిక ప్రజలు, ఖాదీసమితి చేసిన కృషిని గురించి నివేదికలు చదివిన తర్వాత శ్రీమతి నీలం సంజీవరెడ్డిగారు అంబర్ చర్ఖాలు పంచారు. ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ముఖ్యంగా మహిళలకు ఉద్దేశించిన అంబర్ చర్ఖా శిక్షణ కార్యక్రమంలో జరుగుతున్న కృషిని గురించి ఆమె ప్రస్తావించింది కొందరు ముస్లిం మహిళలుకూడా ముందుకు వచ్చి యీ శిక్షణ పొందటం తనకు సంతోషదాయకంగా వున్నదని శ్రీమతి సంజీవరెడ్డి పేర్కొన్నది పరదా పద్ధతి ఏర్పరచిన అవరోధాలను తొలగించుకొని, పురుషులతోపాటు భుజం భుజం కలిపి కృషిచేయటానికి మహిళలు ముందడుగు వేయాలని ఆమె ఉద్బోధించింది. వివిధ జీవిత రంగాలలో మహిళలకు తగుప్రాతినిధ్యం లభించాలి. నేటి ప్రజాస్వామ్యయుగంలో అభివృద్ధిపొందటానికి మహిళలక్కూడా అనేక అవకాశాలు వున్నాయి ఒకవైపు ఇండ్లలో పనులు చేసుకుంటూ, మరొకవైపు జాతి యొక్క సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధి రంగంలో కూడా, వారు పనిచేయవలసి వుంటుతూ విధంగా జరగాలంటే ఆర్థికంపరితులు విద్యాపరిధిస్థితులు మెరుగుపడాలి. దీనికి మహిళలు కూడా కొంత బాధ్యత వహించి పనిచేయక తప్పదు. క్రమక్రమంగా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, ముఖ్యంగా జిల్లా ప్రాంతాలలోని వారు యీ విషయాలను గుర్తించి, బాధ్యత వహించి పనిచేయటానికి ఉద్యుక్తులవుతూవుండడం సంతోషించదగిన విషయం. యీ ప్రాంతంలో చర్ఖా శిక్షణ పొందుటకు ముందుకు వచ్చిన మహిళలను శ్రీమతి సంజీవరెడ్డి అభినందించి, మున్ముందు శిక్షణ జట్టులలో స్త్రీలు, విరివిగా పాల్గొనాలని ఉద్బోధించింది. కాస్మోపాలిటన్ హాస్టలు, చేనేత వస్త్రాల ఎంపోరియంను గూడా శ్రీమతి సంజీవరెడ్డి సందర్శించింది.

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి

(మాస్టాఫ్ విలేఖరి)

హైద్రాబాద్, సెప్టెంబర్ 14

హైద్రాబాదులోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికివచ్చే రోగుల సంఖ్య పెరిగినా డాక్టర్ల సంఖ్య తదనుగుణంగా పెంచబడనట్లు కనిపిస్తున్నది. ప్రతిరోజూ వందలాది స్త్రీలు ఈఆసుపత్రికి వస్తుంటారు. వారు వరసలో నిలబడలేక "నేను ముందు అంటే నేను ముందు వచ్చానని" రోజూ తగవులాడు కొంటుంటారు. ఈ ఆసుపత్రిలో స్త్రీ వ్యాధుల చికిత్సకు, గర్భిణీస్త్రీల పరీక్షకు, ప్రసూతికి ప్రత్యేక ఏర్పాట్లున్నవి. ఆసుపత్రిలోని మూడు విభాగాలకూ డా॥ శ్రీమతి పి. ఎం. నాయుడు, డా॥ శ్రీమతి కనక దుర్గమ్మ డా॥ సూర్తి ఇన్‌ఛార్జిగా ఉన్నారు. నలుగురు హౌస్ సర్జెన్లు, ఇద్దరు డ్యూటీమెడికల్ ఆఫీసర్లు, ఒక ఆర్. ఎం. ఓ. ముగ్గురు రెసిడెన్షియల్ పోస్టుగ్రాడ్యుయేట్లు ఉద్యోగ బృందంలో ఉన్నారు. ప్రతి యూనిట్‌కు నలుగురేసి అసిస్టెంట్లు, గౌరవ ట్యూటరు ఉన్నారు. ప్రతి ప్రసూతి వార్డుకు ఇద్దరేసి అసిస్టెంటు సర్జన్లున్నారు. ఇంకా ఏంటీ—నేటల్ ఆఫీసర్, అసిస్టెంటుహౌస్ సర్జన్లు ఉన్నారు మొత్తం ఆసుపత్రి సూపరింటెండెంటుగా నున్న డా॥ పి. ఎం. నాయుడు ఈ వివరాల్ని తెలియజేస్తూ ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఏమీ లేదన్నారు. కాని ఔట్ పేషంటు వార్డులో స్త్రీల కొట్లాటలు చూస్తుంటే సిబ్బంది కొరత లేకపోవడమేమిటి? అనిపిస్తుంది

ఆసుపత్రి ఉదయం 8-30 నుండి 10-30 వరకూ ఔట్ పేషంట్లను చూస్తుంటే చాలమంది స్త్రీలు 8-30 ప్రాంతంలో రాకతమ భర్తల్ని ఆఫీసులకు పంపి 10-30 సమయానికే వస్తారనీ, ఆసమయంలోనే రద్దీగా ఉంటుందనీ డా॥ కనకదుర్గమ్మ అన్నారు.

ఏమైనా రాజధానీనగరంలో ప్రత్యేకం స్త్రీవ్యాధుల చికిత్స (గైనిక్సు), ప్రసూతి విషయమై నిపుణులైన డాక్టర్లతో అధునాతనమైన పరికరాలతో నున్న ఆసుపత్రి యిదొక్కటే గనుక సిబ్బంది కొరత లేకుండా స్త్రీరోగులు గర్భిణీస్త్రీల అవసరాల్ని తీర్చేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిది.

ఈ ఆసుపత్రిలో రెండు రకాల నర్సులకు చికిత్స యిస్తారు. పోస్టుగ్రాడ్యుయేటు వైద్యవిద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ యివ్వబడుతుంది. ప్రత్యేకం ఎక్సురేయూనిటు, కుటుంబ నియంత్రణ విభాగంకూడ యిందున్నవి.

ఈ ఆసుపత్రి స్వల్పకాలంలో యింత అభివృద్ధి చెందడానికి డా॥ పి. ఎం. నాయుడుగారి సమర్థత, వ్యవహార దక్షత కారణాలు ఆమె ఆసుపత్రిలోని అన్ని విభాగాల్ని స్వయంగా పర్యవేక్షిస్తూ, అత్యంత శ్రద్ధ తీసుకొని స్త్రీ లోకానికి సేవచేయాలనే పిడుతో కృషి చేస్తున్నారు.

అమెరికా జనాభా 17 న్నర కోట్లు

వాషింగ్‌టన్, సెప్టెం 14

వాషింగ్‌టన్ జనాభా కార్యాలయం నివేదికప్రకారం ఆగస్టు 1నాటికి అమెరికాలోగల మొత్తం జనాభా 174826000అని తేలింది గతయేడాది లెక్కకన్న ఇది 2852000 ఎక్కువగా ఉందట.

కేంద్ర నూనెగింజల సంఘం

సెప్టెంబర్ 17 నుండి హైద్రాబాదులో ఉపసంఘ సమావేశం

హైద్రాబాద్, సెప్టెం 14

భారత కేంద్ర నూనెగింజల సంఘ వివిధ ఉపసంఘాల ఆరునెలల సమావేశాలు సెప్టెంబర్ 17 నుండి 20వరకూ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ పాచ్.సీతారామరెడ్డి అధ్యక్షతలో హైద్రాబాదులో జరుగును.

ప్రస్తుతం అమలు జరుగుతున్న వివిధ పరిశోధన, అభివృద్ధి పథకాల వివరాలు, సాంకేతిక కార్యక్రమాల్ని ఆ ఉపసంఘం పరిశీలిస్తుంది.

వ్యవసాయ రంగంలో ఆరు కొత్త పథకాల్ని పరిశీలిస్తుంది. గ్రామ నూనె ప్రక్రియ ఉపసంఘం కొత్త గానుగల పథకాల్ని, మార్కెటింగు ఉపసంఘం అజండాలోని 19 అంశాల్ని పరిశీలిస్తుంది.

గంగపుత్ర సంఘం ప్రేమ్‌బాగ్

హైద్రాబాద్, సెప్టెంబర్ 13

గంగపుత్ర సంఘం ప్రేమ్‌బాగ్ యొక్క వార్షిక ఉత్సవము మరియు ఎన్నికలు శ్రీమాన్ వి బిలయ్య జిల్లా సంఘం ఉపాధ్యక్షుల అధ్యక్షతన శ్రీ శంకర్జీ ఉద్యానవనములో జరుపబడినది శ్రీయుతులు ఎస్. రాజలింగం సంధి మల్లేశం ఎస్. విఠలు కూరి వంగలరాజయ్య సంధ్రి ఎల్లయ్య కాంతయ్య ఎ. కొమురయ్యగార్లు గంగపుత్రులలో ఆనాటినుండి నాటుకొనిఉన్న మూఢ నమ్మకాలను తొలగించి దైవికముగా సాంఘికముగా ముందంజవేయుటకు ఉద్బోధించిరి. ఈదిగువకార్యవర్గంఎన్నుకొనబడినది.

గడ్డం మైసయ్య అధ్యక్షులు బిజ్జి గండయ్య ఉపాధ్యక్షులు రేగుల భూమయ్య కార్యదర్శి తలమడ్ల బాలయ్య సహకార కార్యదర్శి గడ్డం రాజమల్లయ్య కోశాధికారి.

సభ్యులు:- బిజ్జి చిన్న గండయ్య ఆరేటి చంద్రయ్య, నాగులకొండయ్య తోలపల్లి నరసయ్య, దుబ్బాక యెల్లయ్య నారాయణరావుపేట బాలయ్య.

రేడియో

హైద్రాబాద్- ఎ

మంగళవారం, సెప్టెంబర్ 16

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 దోమాడ చిట్టి అబ్బాయి: నాదస్వరం 7 45 జావళీలు (ఎ.భ) 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 కార్యక్రమ వివరణ (ఉర్దూ) 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మిశ్రమాధురి [భ], 1-00 మహిళా సమాజం 1-30 వాద్య గోష్ఠి నిలయ విద్యాంసులు 1-50 తె వా, 2-00 ఎమ్. రాజగోపాల శర్మ (భ) 2-10 ఉ-వా, 2-50 సుగమ్ సంగీతము (భ), 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 ప్రసంగము (ఉర్దూ) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 నారాయణతీర్థుల తరంగాలు (ఎ భ).8 -00క్వర్టన్‌హుసేన్: ఖయాల్ 8-20 మహ్మద్ సుభాన్ ఖాన్: తఠ్లా. 8-30 కర్ణాటక సంగీతం, 9-00 ఆం.వా. 9-15 ఉ.వా, 9-30 కుత్తేకి మౌత్ నాటిక (ఉర్దూ) రచన: కృష్ణన్ చందర్ 10-00 కర్టన్ హుసేన్: ఖయాల్ 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైద్రాబాదు- ఎ వలె, 8-15 ఉదయ సంగీతము (భ), ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి డి. కె, పట్టమ్మాళ్ 8-30 హైద్రాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు- ఎవలె 2-10 టి ఎస్. రాజరత్నంపిళ్లై: నాదస్వరం (భ), 2-20 సుగమ సంగీతము (భ). హైదరాబాద్ ఎ వలె 3-45 వింజమూరి వరదరాజ అయ్యంగార్ 4-15 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు- ఎ వలె 7-30 లయవిన్యాసం, నిలయ విద్యాంసులు 7-50 హైద్రాబాద్ ఎ వలె 9-15 రాధ, జయలక్ష్మి (భ), 9-30 కుచేలోపాఖ్యానము నుండి కీర్తనలు (ఎ. భ), 10-00 కర్ణాటక గాత్ర సంగీతము (ఎ. భ), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, మహాగణపతే—నాటనారాయణి 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని, వినాయక స్తుతి 7-00 తె-వా, 7-15 దోమాడ చిట్టిఅబ్బాయి: నాదస్వరం పరాశక్తి సావేరి (ఆది) త్యాగరాజ కృపయాపాలయ— చారుకేశి (చాపు) స్వాతి తిరునాళ్ వందనము- శహన (ఆది) త్యాగరాజ 7-45 సంగీతశిక్షణ 8.00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా సమాజం [హైదరాబాద్ నుండి రిలే] 1-30 బి. ఎస్. రాజలయ్యంగార్ (భ). 1-40 హిం-వా, 1-50 తె-వా, 3-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6- 15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్ర 7-30 వినాయక స్తుతి: నిలయవిద్యాంసులు 8-00 నూకల సత్యనారాయణ 8-30 గానమంజరి[భ]. 9-00ఆం-వా, 9-15 సాహిత్యానందిని 9-30 ఎ ఐ. ఆర్. వాద్యబృందం 10-00 దోమాడ చిట్టి అబ్బాయి: నాదస్వరం 10-30 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

బంగారు, వెండి వర్తకుల అన్నదానం

సికింద్రాబాద్, సెప్టెం 14

సికింద్రాబాద్ జనరల్ బజార్‌లోని వెండి, బంగారు వర్తక సంఘ అధ్యక్షులు రాజసాహెబ్ బూరుగుమహాదేవ్ ఆధిపత్యంలో వెండి, బంగారు వర్తకసంఘంవారు 1500 మంది బీదలకు అన్నదానము చేశారు. బన్నిలాల్‌పేట సేవాశ్రమంలోని 150 మంది గ్రుడ్డి, కుంటి, మూగవాండ్లకు కూడ అన్నదానము చేశారు.

హోం మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి సెప్టెంబర్ 20 న బయలుదేరి వరంగల్, హనుమకొండ, ఆలేరులలో పర్యటించి 21సాయంత్రం హైద్రాబాద్‌కు తిరిగివస్తారు.

.....

శ్రీబాలసరస్వతి ఆంధ్రభాషా నిలయం (గౌలిగూడా చమన్) లో వినాయక చతుర్థిసందర్భంగా18-9-58 మంగళవారం సాయంత్రం 5-30గంటలకు సారస్వతసభ జరుగగలదు. అధ్యక్షులు: దేవులపల్లి రామానుజరావు గారు డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగారు బమ్మెర పోతన అను విషయముపై ప్రసంగిస్తారు.

విజయవంతమైన 10 వ వారం

ఉత్తమ సంగీతమయ చిత్రము

బాంబే ఫిలిమ్స్ వారి

'యహూది'

తా॥ సోహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్, నజీర్‌హుసేన్, అన్వర్, కక్కు, కమలాలక్ష్మణ్.

నిర్మాత: సావక్ బి. వాచ.

దర్శకత్వం: బిమల్ రాయ్.

సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్ హైద్రాబాద్.

చిత్రా సికింద్రాబాద్.

(శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)

(Trupix)

ప్రెసిడెంట్ ఫౌన్‌టెన్ పెన్

నేటి రాత్రి

నరసువారి "భలేరాముడు"

ప్యారడైజ్ సికింద్రాబాద్.

[Cima] తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి. (రాజశ్రీ విడుదల)

నేటి రాత్రి నేటి రాత్రి

పుష్ప పిక్చర్స్ వారి సాంఘిక చిత్రం

ఘర్ సంసార్

తా॥ నర్గిస్, బాలీరాజ్ సహానీ, రాజేంద్ర కుమార్, కన్హయ్, పద్మి, జెబి దేవీ, జానివాకర్.

నిర్మాత: ఎ. ఎ. నడియాడ్‌వాలా. దర్శకత్వం: బి. యం వ్యాస్. సంగీతం: రవి.

అశోక్ - హైద్రాబాద్. & మనోహర్ - సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-15, 9-30 గం॥

(Trupix) విజయ రిలీజ్.

4 వ సంయుక్త వారము

"పక్ హిందుస్తా" "నయాదౌర్" చిత్ర నిర్మాతలు సమర్పించిన అత్యుత్తమ సాంఘిక చిత్రము

బి. ఆర్. ఫిలిమ్స్ వారి

సాధన

తా: వైజయంతిమాల, సునీల్‌దత్, లీలాచిట్నీస్, మన్‌మోహన్‌కృష్ణ.

నిర్మాత, దర్శకుడు. బి.ఆర్. చోప్రా.

దీపక్ - హైద్రాబాద్. అజంతా - సికింద్రాబాద్.

ప్రతి బుధవారము సా॥ 9-0 గం॥ మరియు ప్రతి ఆదివారము ఉ॥ 10-45 గం॥ లకు.

చిత్రపు కథను రేడియో సిలోన్ నుంచి వినండి!

ఉచిత ప్రవేశములు లేవు

(Cima) (ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్)

Edited Printed and Published by N. Narotham Reddy MA for the Golkonda Publication Ltd at the Golkonda Patrika Press Hyderabad (A.P.)